# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

వెలుగు

3rd ANNIVERSARY CELEBRATIONS

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 10 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 343/ పేజీలు : 8 / వెల : రూ.5/-




లేటుగా వచ్చారని స్టూడెంట్స్‌ను వీరబాదుడు బాదిన టీచర్..

## భక్తులను ఒకేసారి క్యూలైన్లలోకి ఎందుకు వదిలారు?

- తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోయిన ప్రాంతాన్ని పరిశీలన
- హైవేకు దగ్గరగా ఉండటంతో భక్తులు పెద్ద ఎత్తున పద్మావతి పార్క్‌కు వచ్చారు
- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

## భవిష్యత్తు యుద్ధంలో కాదు.. బుద్ధుడిలో ఉంది

రష్యా, ఇజ్రాయెల్‌కు మోదీ సందేశం

- ఒడిశాలో అడుగడుగునా వారసత్వం కనిపిస్తుంది
- ఇక్కడినుంచి వ్యాపారులు సుమత్రా, బాలి, జావా వంటి
- ప్రాంతాలకు వెళ్ళి వ్యాపారాలు చేసేవారు..
- భారత్ ప్రజాస్వామ్యానికి కేవలం తల్లి లాంటిది మాత్రమే కాదు..
- అది మన జీవితాల్లో భాగం..
- విదేశాల్లో జీవించేవారు భారత్‌కు రాయబారులుగా నేను చూస్తాను
- భారత్ నుంచి యువత పూర్తి నైపుణ్యాలతో విదేశాలకు
- వెళ్లేలా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- జీ20 సందర్భంగా దేశవ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తాం..
- భారత్ వైవిధ్యాన్ని ప్రపంచానికి తెలియజేశాం...
- మన వారసత్వ, విభిన్న సంస్కృతులను ప్రపంచం గమనిస్తోంది
- భారత్ కేవలం యువ దేశమే కాదు.. నిపుణులైన యువకుల దేశం
- భారత్‌కు 'విశ్వబంధు'గా గుర్తింపు ఉంది భారత ప్రధాని మోదీ

2లో

మానవుడి భవిష్యత్తు యుద్ధంలో లేదని.. బుద్ధుడిలో ఉందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. నేడు ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాస భారతీయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఒడిశాలో అడుగడుగునా వారసత్వం కనిపిస్తుందని పేర్కొన్నారు.


దేవదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్

శ్రీ మద్దులేటి నరసింహ స్వామి వారి దేవస్థానము



ఆర్.యస్.రంగాపురం (గ్రామము), బేతంచెర్ల మండలం, నంద్యాల జిల్లా.

ఆహ్వానము

శ్రీ క్రోధి నామ సంవత్సర

ముక్కోటి ఏకాదశి మహోత్సవములు - 2024-25

08-01-2025 నుండి 11-01-2025 వరకు

ఉత్సవ కార్యక్రమాలు తేదీ: 08-01-2025 - పుష్య శుద్ధ నవమి బుధవారం

ఉదయం : 6.00 గంటలకు శ్రీస్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు
సాయంత్రం : 4.00 గంటలకు అంకురార్పణ, కలశపూజ, హోమము, మహామంగళహారతి, సహస్ర దీపాలంకరణ సేవ
సాయంత్రం : 7.00 గంటలకు హనుమద్వాహనముపై శ్రీస్వామి వారి ఉత్సవమూర్తి ఊరేగింపు.
రాత్రి : గం. 9.00 లకు ఘంటసాల సంగీత విభావరి గుంతకల్లు వారిచే వివిధ పాటల ఆలాపన, శ్రీ సాయి ఆర్కెస్ట్రా ఈవెంట్.

తేదీ: 09-01-2025 - పుష్య శుద్ధ దశమి గురువారం

ఉదయం : 6.00 గంటలకు శ్రీస్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, సుదర్శన హోమము, మహా మంగళహారతి
సాయంత్రం : 4.00 గంటలకు గజవాహనంపై శ్రీ స్వామి అమ్మవార్ల వేంచేపు చివరగా వేదస్వస్తి ఊరేగింపు
రాత్రి: 7.00 గంటల నుండి గజవాహనం పై శ్రీస్వామి వారి ఉత్సవమూర్తి ఊరేగింపు జరుగును.
రాత్రి: 9.00 గంటల నుండి భక్త చింతామణి గొప్ప పౌరాణిక నాట్య ప్రదర్శన.

తేదీ : 10-01-2025 - పుష్య శుద్ధ ఏకాదశి శుక్రవారము

ఉదయం: 3.30 గంటలకు ప్రత్యేక పూజలు, ఉదయం 4.30 గంటలకు ఉత్తర ద్వార దర్శనము
ఉదయం: 10.00 గంటల శ్రీ భూ,నీళా సమేత ఘణ మద్దిలేటి స్వామి వార్లకు కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును.
సాయంత్రం: 4.00 గంటలకు చెక్కభజనలు, కోలన్నకట్టెలు మధ్య శ్రీస్వామి అమ్మవార్ల రథోత్సవము జరుగును.

తేదీ : 11-01-2025 - పుష్య శుద్ధ ద్వాదశి శనివారము

ఉదయం: 9.00 గంటలకు చతుస్థానార్చన, బలిహరణ, మహాపూర్ణాహుతి, చక్రస్నానము, ఉదయం: 10.00 గంటల నుండి మద్దిలేరు వాగు కోనేరు నందు నిర్వహించబడును. సాయంత్రం: 5.30 గంటలకు మద్దిలేరు వాగు కోనేరు శ్రీస్వామి అమ్మవార్ల తెప్పోత్సవము జరుగును.

దేవస్థానం అభివృద్ధి కొరకు భక్తులు విరివిగా విరాళాలు ఇవ్వవలసినదిగా కోరడమైనది.

| అభివృద్ధి పనులకు: | గోశాల అభివృద్ధి పనులకు : | నిత్యన్నదాన సత్రము నిర్వహణ & అభివృద్ధి |
|---|---|---|
| A/c No. 101910100148431 | A/c No. 91166310880 | A/c No. 91166311001 |
| IFSC UBIN0810193 | IFSC APGB0003209 | IFSC APDB0003209 |

భక్తులకు సమాచారం నిమిత్తము ఫోన్ నెంబర్లు :

దేవస్థానం కార్యాలయము ఫోన్ నెం : 8333907850
రూము బుకింగ్ ఫోన్ నెం : 8333907851
శానిటేషన్ (క్లీనింగ్) కొరకు ఫోన్ నెం : 8333907852
నీటి సరఫరా కొరకు ఫోన్ నెం : 8333907853
ఎలక్ట్రీషియన్ ఫోన్ నెం : 8333907854

శ్రీ యం.రామాంజనేయులు
ఉపకమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి
వేదపండితులు, అర్చకులు మరియు ఇతర సిబ్బంది.


## తమాషా అనుకోవద్దు..!!

ఘటనాస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు.. అధికారులపై ఆగ్రహం

తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను పరిశీలించిన ఏపీ సీఎం

### నగరంలోని బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలన..

- ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరపున బాధితులకు అందిస్తున్న సహాయంపై ఆరా
- తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం
- ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలి
- భక్తుల రద్దీ పెరుగుతుంటే తితిదే అధికారులు ఏం చేస్తున్నారు?
- ప్రతి ఒక్కరికీ చెబుతున్నా.. బాధ్యత తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలి
- భక్తుల రద్దీ చూసి టికెట్లు ఇవ్వాలి.. భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాక ఏం చేశారు?
- తితిదే జేఈవో గౌతమిని ప్రశ్నించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- జేఈవోగా మీరు చేయాల్సిన బాధ్యత గుర్తులేదా?అని ఆగ్రహం వ్యక్తం
- భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ఏపీ సీఎం

తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది... తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తిరుపతి రుయా ఆస్పత్రిలో మృతుల కుటుంబ సభ్యులను మంత్రులు అనగాని, అనిత, పార్థసారథి, ఆనం రామనారాయణరెడ్డి పరామర్శించారు. స్విమ్స్ ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించి వైద్యులతో మాట్లాడారు.



**తిరుపతి :** తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు పరిశీలించారు. విజయవాడ నుంచి బయల్దేరి



రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి తిరుపతి వచ్చారు. నగరంలోని బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరపున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. "భక్తుల రద్దీ పెరుగుతుంటే తితిదే అధికారులు ఏం చేస్తున్నారు? ప్రతి ఒక్కరికీ చెబుతున్నా.. బాధ్యత తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలి. తమాషా అనుకోవద్దు" అని వ్యాఖ్యానించారు. భక్తుల రద్దీ చూసి టికెట్లు ఇవ్వాలని తెలియదా? భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాక ఏం చేశారు? అని తితిదే జేఈవో గౌతమిని సీఎం ప్రశ్నించారు. జేఈవోగా మీరు చేయాల్సిన బాధ్యత గుర్తులేదా?అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంబులెన్స్‌ల లభ్యత గురించి సీఎం ఆరా తీశారు. చంద్రబాబు వెంట మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం: హోంమంత్రి అనిత**

తిరుపతిలో తొక్కిసలాట ఘటన ప్రమాదమా..? కుట్రా..? అనే కోణంలో విచారణ చేస్తున్నామని హోంమంత్రి అనిత తెలిపారు. బాధితులను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎవరి వైఫల్యం ఉందనేది సీసీ కెమెరాల ద్వారా తెలుస్తుందని చెప్పారు. బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూస్తామని చెప్పారు. వైకుంఠ ఏకాదశి మొదలయ్యే సమయంలోనే ఈ ఘటన జరగడం దురదృష్టకరమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఘటనకు కారణం తొందరపాటు చర్యా? సమన్వయా లోపమా? అనేది విచారణలో వెల్లడవుతుందని చెప్పారు. మృతదేహాలను వారి స్వస్థలాలకు పంపుతామన్నారు. అంత్యక్రియలకు సహకారం అందించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు రెవెన్యూ మంత్రి అనగాని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.

**ఒక్కసారిగా గేట్లు తెరవడంతో తొక్కిసలాట: కలెక్టర్**

..2లో..

సూర్య
శుక్రవారం 10 జనవరి, 2025

# పండుగ వేళ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమల్లోనే ఉంటుందా..?

**సంక్రాంతి నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 6432 ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం ఇప్పటికే నిర్ణయించింది. ప్రధానంగా ఈ నెల 10, 11, 12 తేదిల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేసింది. అలాగే, ఈ నెల 19, 20 తేదిల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది.**

సంక్రాంతి నేపథ్యంలో హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుంది. సంక్రాంతి పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.50 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 10, 11, 12



తేదిలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 19, 20 తేదిల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యూలర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుంది. ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ.. రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ఈ సంక్రాంతికి కేవలం 5 రోజులు పాటు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ సవరించింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను www.tgsrtcbus.in వెబ్ సైట్ లో చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. సంక్రాంతి ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000,040-23450033 సంప్రదించాలని సూచించింది.

# తిరుపతి తొక్కిసలాట ఘటనలో మృతులు వీరే..

**తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.. ఈ తొక్కిసలాట ఘటనతో రుయా, స్విమ్స్ ఆసుపత్రిలో మృతుల కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.. టీటీడీ బైరాగిపట్టెడలో ఎంజీఎం స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రం ఆరుగురి పాలిట మృత్యు ప్రాంగణమైంది. కాగా.. మృతుల వివరాలను అధికారులు ప్రకటించారు.. ఐదుగురు మహిళలు ఉన్నట్లు తెలిపారు.**



తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.. ఈ తొక్కిసలాట ఘటనతో రుయా, స్విమ్స్ ఆసుపత్రిలో మృతుల కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.. టీటీడీ బైరాగిపట్టెడలో ఎంజీఎం స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రం ఆరుగురి పాలిట మృత్యు ప్రాంగణమైంది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మృతి చెందగా.. 48 మంది అస్వస్థతకు గురయ్యారు. చనిపోయిన ఆరుగురిలో.. ఐదుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రుయాలో నలుగురు, సీమ్స్ లో ఇద్దరు మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. గాయపడ్డ క్షతగాత్రులకు వైద్య సేవలు కొనసాగుతున్నాయి.. రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో 48మంది క్షతగాత్రులు ఉన్నట్లు పేర్కొన్నారు. రుయాలో 34, స్విమ్స్‌లో 14మందికి చికిత్స అందుతోంది.. మృతులు విశాఖకు చెందిన స్వాతి, శాంతి, తమిళనాడుకు చెందిన నిర్మల, మల్లిగ, నరసరావు పేటకు చెందిన బాబు నాయుడు, రజినీగా గుర్తించారు. మృతులకు రుయాలో పోస్టుమార్టం జరగనుంది. పోస్టుమార్టం తర్వాత బంధువులకు డెడ్‌బాడీలను అప్పగించనున్నారు.

**సమన్వయ లోపంతో..** కాగా..సంక్రాంతి వేళ వచ్చే వైకుంఠ ద్వార దర్శనాల కోసం దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తుల కోసం టీటీడీ పెద్ద ఏర్పాట్లు చేసింది. అయినా టోకెన్ల జారీ కేంద్రాల్లోకి భక్తులను అనుమతించే సమయంలో పోలీసులు, టీటీడీ అధికారుల మధ్య సమన్వయం లోపించింది. బైరాగిపట్టెడలో గంటల కొద్ది వేచి చూసిన భక్తులు గేట్లు తెరవగానే పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో బైరాగిపట్టెడలో టీటీడీ ఎంజీఎం స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రం ఆరుగురి పాలిట మృత్యు ప్రాంగణమైంది. ఆరుగురు మృతి చెందగా.. 48 మంది అస్వస్థతకు గురయ్యారు. చనిపోయిన ఆరుగురిలో.. ఐదుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

**కొనసాగుతున్న టోకెన్ల జారీ..** మరోవైపు తిరుపతి తిరుమలలో 9 కేంద్రాల్లో 94 కౌంటర్లలో యధావిధిగా టోకెన్ల జారీ కొనసాగుతోంది.. మూడు రోజులకుగాను లక్ష 20 వేల టోకెన్లను టీటీడీ జారీ చేస్తుంది.. నిరంతరాయం గా లక్షా 20 వేల టోకెన్లు పూర్తి అయ్యేంత వరకు జారీ చేయనున్నారు.. ఆ తరువాత రోజుకు 40 వేలు టికెట్లను ఏ రోజు కు ఆ రోజు మాత్రమే టీటీడీ జారీ చేయనుంది. ఆఫ్ లైన్ లో రోజుకు 40 వేల టికెట్లను కౌంటర్ల ద్వారా జారీ చేస్తుంది. రోజుకు 70 వేల మంది భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం ఉండనుంది.. 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగనున్నాయి.

# తమాషా అనుకోవద్దు..!!

(మొదటిపేజి తరువాయి)



టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద ఒక్కసారిగా గేట్లు తెరవడంతో తొక్కిసలాట జరిగిందని కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గాయపడిన వారికి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు, మూడు రోజుల్లో వారు కూడా డిశ్చార్జి అవుతారని చెప్పారు. మృతదేహాలకు సత్వరమే పోస్టుమార్టం నిర్వహించి వారి స్వస్థలాలకు పంపుతామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితులను పరామర్శిస్తారని కలెక్టర్ వివరించారు.

# మాతృభాషను రక్షించుకోకపోతే.. అది మన ఉనికికే ప్రమాదం

**(మొదటిపేజి తరువాయి)** చేసుకోవాలని చెప్పారు. మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ప్రాచీన భాషగా గుర్తింపు పొందిన ఆరింటిలో తెలుగు ఒకటని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది మాట్లాడే భాషల్లో తెలుగు 15వ భాష అని పేర్కొన్నారు. మన దేశంలో ఎక్కువగా మాట్లాడే వాటిలో నాలుగోది అన్నారు. “దేశ భాషలందు తెలుగు లెస్స అని కృష్ణదేవరాయులు ఏనాడో చెప్పారు. మాతృభాషను రక్షించుకోకపోతే.. అది మన ఉనికికే ప్రమాదం. జీవోలు తెలుగులో ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు జీవోలు తెలుగులో ఇచ్చేవారు. మహానదిగా విలసిల్లిన తెలుగు.. ఇప్పుడు పిల్ల కాలువగా మారుతోందని బాధగా ఉంది” అని పురందేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, బత్తుల బలరామకృష్ణ, భాజపా నేత సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు యుద్ధంలో కాదు.. బుద్ధుడిలో ఉంది

ఇక్కడినుంచి వ్యాపారులు సుమత్రా, బాలి, జావా వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యాపారాలు చేసేవారని గుర్తు చేశారు. “భారత్ ప్రజాస్వామ్యానికి కేవలం తల్లి లాంటిది మాత్రమే కాదు.. అది మన జీవితాల్లో భాగం. విదేశాల్లో జీవించేవారు భారత్‌కు రాయబారులుగా నేను చూస్తాను. భారత్ నుంచి యువత పూర్తి నైపుణ్యాలతో విదేశాలకు వెళ్లేలా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జీ20 సందర్భంగా దేశవ్యాప్తంగా సదస్సులు నిర్వహించి భారత్ వైవిధ్యాన్ని ప్రపంచానికి తెలియజేశాం. మన వారసత్వ, విభిన్న సంస్కృతులను ప్రపంచం గమనిస్తోంది. భారత్ స్వాతంత్ర్యం సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసులు కూడా తోడ్పడ్డారు. ప్రవాస భారతీయులు వచ్చే ఏడాది ఈ ఉత్సవానికి వచ్చే సమయంలో కనీసం ఐదుగురు విదేశీ మిత్రులను తమతోపాటు తీసుకురండి. భారత్ కేవలం యువ దేశమే కాదు.. నిపుణులైన యువకుల దేశం. భారత్‌కు ‘విశ్వబంధు’గా గుర్తింపు ఉంది. దానిని మరింత బలోపేతం చేయాలి” అని ప్రధాని మోదీ ప్రవాస భారతీయులకు పిలుపునిచ్చారు. మహాకుంభ్, సంక్రాంతి, లోహిర్, మాగ్ బిహు వంటి పండుగల సీజన్‌లో ప్రవాస భారతీయ వేడుకలు జరగడం విశేషమన్నారు. ఈసందర్భంగా ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షుడు క్రిస్టీనే కార్ల వీడియో సందేశం పంపించారు. ఆమె భారత్ పురోగతిని కొనియాడారు. రష్యా, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించకుండా భవిష్యత్తు యుద్ధంలో కాదని.. బుద్ధుడిలో ఉందని పేర్కొన్నారు. అశోకుడు ఖడ్గంతో సామ్రాజ్య విస్తరణకు అవకాశం ఉన్నా.. బౌద్ధం స్వీకరించారని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మోదీ ‘ప్రవాసి భారతీయ ఎక్స్‌ప్రెస్’ రైలును భువనేశ్వర్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, ఒడిశా సీఎం మోహన్‌చరణ్ మాఝి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్ములా-ఈ రేసు కేసు.. కేటీఆర్‌కు.. సుప్రీంకోర్టులో చుక్కెదురు

**(మొదటిపేజి తరువాయి)** దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీనిపై తక్షణ విచారణ అవసరం లేదని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. జనవరి 15న క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుపుతామని వెల్లడించింది. మరోవైపు, ఫార్ములా-ఈ రేసు కేసులో కేటీఆర్ నేడు ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు. రేసు నిర్వహణకు ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ఇచ్చిన ఆదేశాలపై భారాస నేతను ఏసీబీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. అర్వింద్ కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్, రికార్డ్ చేసిన అంశాల ఆధారంగా విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ఒప్పందంలో కేటీఆర్ పాత్ర, విదేశీ సంస్థకు నగదు చెల్లింపుల్లో ఇచ్చిన ఆదేశాలపై ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది.

# భక్తులను ఒకేసారి క్యూలైన్లలోకి ఎందుకు వదిలారు?

**తిరుపతి:** వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో భక్తులు మృతి చెందిన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరు పతి చేరుకున్నారు. బైరాగిపట్టెడ లోని పద్మావతి పార్క్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎం.. తొక్కిసలాటలో భ క్తులు ప్రాణాలు కోల్పోయిన ప్రాం తాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును జేసీ శుభం బన్స ల్, డీఎస్పీ చెంచుబాబు పవన్‌కు వివరించారు. భక్తులను ఎందుకు ఒకేసారి క్యూలైన్లలోకి వదలాల్సి వచ్చిందని పవన్ కల్యాణ్ ప్రశ్నిం చారు. హైవేకు దగ్గరగా ఉండటం తో భక్తులు పెద్ద ఎత్తున పద్మావతి పార్క్‌కు వచ్చారని అధికారులు వివరించారు.

# సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతి



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు తెలంగాణ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తన పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. బ్రిస్బేన్, దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇందుకోసం ఆరు నెలల పాటు తన పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం.. జులై 6లోగా పాస్‌పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

# లేటుగా వచ్చారని స్టూడెంట్స్‌ను వీరబాదుడు బాదిన టీచర్..

**టెన్త్, ఇంటర్మియట్ చదువుతున్న విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ విచక్షణారహితంగా కొట్టాడు. దీంతో విద్యార్థులకు వాతలు తేలాయి. విషయం తెలియడంతో తల్లిదండ్రులు.. స్కూల్‌కి చేరుకుని ఆందోళన దిగారు. అతడ్ని సస్పెండ్ చేయాంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి...**

చదువు చెప్పాలి.. తప్పు చేస్తే.. కాస్త గట్టిగా భయం చెప్పాలి. అంతేకానీ ఇలా పశువులను బాదినట్లు బాదితారా..? సిద్దిపేట – కొండపాక మండలం దుద్దెడలోని గురుకుల పాఠశాలలో చదువతున్న 30 మంది ఇంటర్మీడియట్, టెన్త్ విద్యార్థులు.. ఉదయం వేళ నిర్వహించిన ప్రత్యేక స్టడీ అవర్స్‌కు వివిధ కారణాల వల్ల ఆలస్యంగా వచ్చారు. దీంతో తన మాట వినలేదని ఫిజికల్ డైరెక్టర్ వాసు చెలరేగిపోయాడు.




కర్రతో స్టూడెంట్స్‌ను చితకబాదాడు. ఒళ్లంతా వాతలు తేలడంతో.. తరగతిలో కూర్చోవడానికి తీవ్ర ఇబ్బంది పడ్డారు. తీవ్రంగా గాయపడిన కొందరిని సిద్దిపేటలోని ఒక ఆస్పత్రిలో చికిత్స చేయించినట్లు సమాచారం అందుతోంది. ఫిజికల్ డైరెక్టర్ దాడిలో గాయపడిన మరో విద్యార్థి హర్షవర్ధన్ హైదరాబాద్లోని రామంతాపూర్‌లో నివాసం ఉంటున్న తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో.. వారు పాఠశాలకు చేరుకొని కన్నీటిపర్యంతమయ్యారు. కేవలం స్టడీ అవర్‌కు లేట్ వచ్చారని ఇలా దాడి చేస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డలు సరిగ్గా చదవకపోతే సమాచారం ఇస్తే.. తాము మంచి చెబుతామని కానీ ఇలా దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. ఫిజికల్ డైరెక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పేరెంట్స్ ఆందోళలను దిగారు.. విద్యార్థులను చితకబాదిన ఫిజికల్ డైరెక్టర్‌ను సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు. విద్యార్థుల మధ్య చదువులో కాంపిటేషన్ వచ్చేలా చేయాలి.. టాపర్స్‌గా నిలిచినవారికి బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేయాలి.. సులవైన, సరమైన పద్దతుల్లో విద్యాభోదన చేయాలి. అప్పుడు.. స్టూడెంట్స్ పోటీతత్వంతో చదువుల్లో పోటీపడతారు. అంతేకానీ ఇలా దండిస్తే ఏ మాత్రం ఉపయోగం ఉండదని విద్యావేత్తలు అంటున్నారు.

# సుప్రీంకోర్టులో సినీ నటుడు మోహన్ బాబుకు స్వల్ప ఊరట..

**సీనియర్ హీరో మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. జర్నలిస్ట్ పై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం మోహన్ బాబు ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.**



టాలీవుడ్ సినీ నటుడు మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీచేసింది. అలాగే ఈ కేసును నాలుగు వారాలకు వాయిదా వేసింది. కొద్ది రోజుల క్రితం టీవీ 9 జర్నలిస్టుపై మోహన్ బాబు దాడి చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టులో పిటిషన్ పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ పై జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా విచారణ జరిపారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణ వరకు మోహన్ బాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.

# వచ్చే ఏడాది నుంచి ఇంటర్‌లో సీబీఎస్ఈ సిలబస్ అమలు చేస్తాం.. ఇంటర్ విద్యా మండలి

**ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతుంది. ఈ క్రమంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా బుధవారం మీడియా సమావేశంలో కీలక విషయాలు వెల్లడించారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ఇంటర్ విద్యలో సంస్కరణలు తీసుకురానున్నట్లు ప్రకటించారు..**

**అమరావతి, జనవరి 9:** ఇంటర్ విద్యలో కీలక సంస్కరణల దిశగా రాష్ట్ర ఇంటర్ బోర్డు సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన పలు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా బుధవారం (జనవరి 8) మీడియా సమావేశంలో తెలిపారు. ఇంటర్ విద్యలో జాతీయ విద్యా విధానం%-%2020కి అనుగుణంగా సంస్కరణలను అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పాఠశాల విద్యలో సీబీఎస్ఈ విధానంలో ఎన్సీఈఆర్టీ పాఠాలను బోధిస్తుండగా, ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతిలో సైతం సీబీఎస్ఈ విధానంలోకి మారింది. ఇక వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యలోనూ ఎన్సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశ పెట్టనున్నట్లు ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడించారు. ఈ క్రమంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో పబ్లిక్ పరీక్షలు రద్దు చేసి, సాధారణ వార్షిక పరీక్షలు నిర్వహించాలనే ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలిపారు.




చాలా ఏళ్లుగా ఇంటర్ విద్యలో సంస్కరణలు జరగలేదని, జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా సైన్స్, ఆర్ట్స్, భాషా సబ్జెక్టుల్లో సంస్కరణలు అమలు చేస్తామన్నారు. 2024-25 నుంచి పదో తరగతిలో ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టారు. 2025-26 ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎన్‌సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలు ప్రవేశపెడతాం. దీంతో నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు సులభమవుతుందన్నారు. దేశ వ్యాప్తంగా చూస్తే 15 రాష్ట్రాల్లో ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను ఇంటర్‌లో ప్రవేశపెట్టారని, దేశం మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లోనే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల్లో సెకండియర్ పరీక్షల్ని మాత్రమే నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ నిర్ణయం మేలు చేస్తుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఫస్టియర్ పరీక్షలను ఇంటర్నల్‌గా నిర్వహించబోతున్నాని వెల్లడించారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్ఈ సిలబస్‌ను ఇంటర్‌లో ప్రవేశపెట్టి, కొత్త ముసాయిదా ప్రకారం ప్రతి సబ్జెక్టులో ఇంటర్నల్, ప్రాక్టికల్స్ తప్పనిసరని చేస్తున్నట్లు తెలిపారు. ఈ అంశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల సూచనలు, సలహాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సలహాలు, సూచనలు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వెబ్‌సైట్‌లో జనవరి 26లోగా వెల్లడించాలని కోరారు. లేదా biereforms@gmail. com మెయిల్‌కు సైతం అభిప్రాయాలు పంపాలని కృతికా శుక్లా తెలిపారు.

### వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా సముచిత స్థానం కల్పించిన శిల్ప కుటుంబానికి

# కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ దాల్మిల్ అమీర్

**నంద్యాల జనవరి 09 సూర్య న్యూస్** వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు కృషి చేసిన, సముచిత స్థానం కల్పించిన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి,







మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, నాగిని రవి సింగారెడ్డి ప్రత్యేకంగా డా. దాల్మిల్ అమీర్ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నిక చేసి గొప్ప అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. నంద్యాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానాని తెలిపారు. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముందస్తుగా నేడు కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఇటీవల అమెరికన్ యూనివర్సిటీ వారిచే గౌరవ డాక్టరేట్ పొందిన సంధర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి డా. దాల్మిల్ అమీర్ బాషకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థినికి

# వీల్ చైర్ అందజేత

**గోరంట్ల జనవరి 09 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలోని ఎం ఆర్ సి ఆవరణలోని ఐ ఈ ఆర్ టి కార్యాలయంలో గురువారంలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థినికి వీల్




చైర్ అందజేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి జాన్ రెడ్డప్ప అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బైసాని రవిశంకర్ జ్ఞాపకార్థం దాతలు దివ్యాంగ విద్యార్థినికి వీల్ చైర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించడానికి మా వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజేష్, ట్రెజరర్ దస్తగిరి, నాగరాజు,సభ్యులు గిరిధర్ గౌడ్, డీకే శ్రీనివాసులు మిడతల శ్రీనివాసులు, మెడికల్ స్టోర్ శివ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్,చాంద్ భాషా,తదితరులు పాల్గొన్నారు.

### పేదవాడి ఆరోగ్యం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపుతున్న

# కూటమి ప్రభుత్వం

**ఆరోగ్య శ్రీ కేవలం ఒక సంక్షేమ పథకం మాత్రమే కాదు ప్రజల పట్ల మానవతా దృక్పథం**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 09 సూర్య న్యూస్** పట్టణం లో స్థానిక వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం నందు పాతిక్రేయుల సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు



నాగేశ్వరరావు మాట్లాడుతూ నేడు ఆరోగ్యశ్రీ పరిస్థితి ఏమిటంటే అనారోగ్యంతో హాస్పిటల్ కు వెళితే అడ్మిట్ చేసుకుంటారో లేదో తెలీదు.వెళ్లిన ఆసుపత్రిలో అవసరమైన డిసీజ్ కవరేజ్ ఉంటుందో లేదో తెలియదు కొత్త హైబ్రిడ్ విధానం ద్వారా రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారు.ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత కాదు అని ఈ ప్రభుత్వం చెబుతోంది.ఈ ప్రైవేట్ ఇన్స్యూరెన్స్ మోడల్ ఫెయిల్యూర్ మోడల్. కొన్ని ప్రభుత్వాలు ఈ విధానాన్ని రద్దు చేసుకున్నాయి.ఈ విధానాన్ని పూర్తిగా మేము వ్యతిరేకిస్తున్నాం.రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆరోగ్య శ్రీ ని ప్రారంభించారు దాన్ని జగన్ వచ్చా క మరింత బలోపేతం చేశారు రూ. 5 లక్షల ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 25 లక్షలకు పెంచడమే కాక, ప్రొసీజర్స్ ను,నెట్వర్క్ హాస్పిటల్స్ ను పెంచిన ఘనత వైయస్ జగన్ ది.పేదవాడి ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అని భావించిన పాలకుడు వైయస్ జగన్ నేడు నెట్వర్క్ ఆసుపత్రులు సేవలు నిలిపివేసే దుస్థితికి తెచ్చింది కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు.చంద్రబాబు బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ అని ఎన్నికల్లో మీరు ఊదరగొట్టారు.తీరా అధికారంలోకి వచ్చాక మీర్చిన సూపర్ సిక్స్,సూపర్ సెవెన్ అంటూ ఇచ్చిన హామీలను ఎలాగూ ఎగరగొడుతున్నారు.మేం ఇచ్చిన పథకాలనూ రద్దుచేస్తున్నారు.ఇప్పుడు కోటిన్నర కుటుంబాల ఆరోగ్యానికి ష్యూరిటీ లేదు కదా, ఉన్న గ్యారంటీని తీసేశారు. ప్రజలకు నష్టంచేసే మీ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. వెంటనే ఆరోగ్యశ్రీని యథాతథంగా ఉంచి అమలు చేయాలని ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నాను.

### సచివాలయాల్లో ఎంపీడీవో

# ఆకస్మిక తనిఖీలు

**గోరంట్ల జనవరి 09 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో 1,2,3, సచివాలయాలను స్థానిక ఎంపీడీవో నరేంద్ర కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. జియో కోఆర్డినేట్స్, ఎం



ఎస్ ఎం ఈ, పిఎసిఎస్ మరియు మిస్సింగ్ సిటిజన్ సర్వేలకు సంబంధించి పురోగతిని సిబ్బందితో అడిగి తెలుసుకొని రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సచివాలయంలో ప్రజలకు అందాల్సిన సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా సిబ్బంది కృషి చేయాలని తెలియజేశారు.

# 2025లో పై చేయి పందెపు రాయుళ్లదా.. పోలీసుల దా...!

**కృష్ణా బ్యూరో జనవరి 09 సూర్య న్యూస్ :** సంక్రాంతి పండుగ వస్తుందంటే ముందుగా గుర్తు వచ్చేది కోడిపందాలు ఈ కోడి పందాలను చూసేందుకు దేశ విదేశాలలో ఉన్న ఈ ప్రాంత వాసులు కుటుంబ సమేతంగా వారి వారి స్వగ్రామాలకు వస్తూ ఉంటారు పండుగ మూడు రోజులు వారి కుటుంబ సభ్యులకు స్నేహితులతోనూ ఆనందోత్సవాలను పంచుకుంటూ ఉంటారు కానీ గత కొన్ని సంవత్సరాల నుండి సంక్రాంతి పండుగ ముందు పోలీసులు జిల్లా అధికారులు ఎక్కడైనా కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్య తీసుకుంటాం అంటూ హెచ్చరికలు జారీ చేయడం కోడిపందెపరాయుళ్లను కోళ్లకు కత్తులు కట్టే వాళ్ళని పోలీసులు అదుపులో తీసుకొని బైండోవర్ చేయడం ఆయా ప్రాంతాలలో సమావేశాల ద్వారా మైకుల ద్వారా కోడి పందాలు నిర్వహిస్తే చర్య తీసుకుంటామని వారిపై షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరికలు జారీ చేయడం మనం చూస్తూనే ఉంటున్నాం కానీ పండుగ ఆఖరి మూడు రోజులు పోలీసులు చేసిన హెచ్చరికలను సైతం మరచి ఎక్కడా కనిపించకుండా స్టేషన్ కే పరిమితం అవడం కూడా మనం చూస్తున్నాం హెచ్చరికలకు అనుగుణంగా పోలీసులు ఎక్కడా కోడిపందాలు నిర్వహించకుండా నిలుపుదల చేస్తారని అందరం ఎదురుచూస్తూ ఉంటాం కానీ ఎన్ని హెచ్చరికలు



జారీ చేసిన ఎంతమందిని బైండోవర్ చేసిన ఆఖరికి కోడిపందాపు రాయుళ్లదే పైచేయిగా నిలిచి పెద్ద ఎత్తున కోడి పందాలు నిర్వహించడం జరుగుతుంది. ఎవరైనా పోలీసులకు కోడిపందాలు నిర్వహిస్తున్నారని చెప్పడానికి ప్రయత్నం చేసిన ఫోన్ మొగదు లిఫ్ట్ చేయరు ఇదంతా గత కొన్ని సంవత్సరాల నుండి అందరూ వింటున్నది చూస్తున్నది కానీ ఈసారైనా కోడిపందెపరాయుళ్లపై పోలీసులు పై చెయ్యి సాధించి కోడిపందాలను నిలుపుదల చేస్తారు అనుకోవటం అవివేకం కోడిపందాలు పెద్ద ఎత్తున నిర్వహించడమే కాకుండా అక్కడే పేకాట చిత్తులు ఆటలు ఆడడమే కాకుండా మద్యం ఏరులై పారి ముక్క అక్కడే దొరకడం జరుగుతుంది మరల ఇప్పుడు 2025లో సంక్రాంతిని పురస్కరించుకుని కోడి పందాలు నిర్వహిస్తే చర్య తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. రాజకీయ పలుకుబడులతో పండుగ మూడు రోజులు ఎక్కడ ఎక్కడ కోడిపందాలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున పందాలు కాస్తూ పేకాట శిబిరాలు నిర్వహిస్తూ ఉంటారు కానీ వారిపై చర్యలు తీసుకోవడానికి ఎవరు సాహసించని పరిస్థితి ఈసారైనా కోటి పందాలను ఎక్కడ నిర్వహించకుండా చర్య తీసుకుంటారేమో వేచి చూద్దాం ఇది ఎలా ఉండగా ప్రతి సంవత్సరం మచిలీపట్నం పెడన అవనిగడ్డ పామర్రు గుడివాడ పెనమలూరు నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున కోడిపందాలు పండుగ మూడు రోజులు నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే.

# టిటిడి దుర్ఘటన అత్యంత విషాదకరం

**కాంగ్రెస్ నేత తులసిరెడ్డి**

**వేంపల్లి జనవరి09 సూర్య న్యూస్:** తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన వారి పవిత్రాత్మ లకు శాంతిని ప్రసాధించాలని భగవంతున్ని ప్రార్థిస్తూ వేంపల్లి లో కాంగ్రెస్



నాయకులు కొద్దిసేపు మౌనం పాటించారు.ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ జనవరి 8 వ తేదీ టిటిడి చరిత్రలో ఒక చీకటి రోజన్నారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకన్లు ఇచ్చే సందర్భంగా జరిగిన తొ క్కిసలాటలో తిరుపతి బైరాగి పట్టెడు కేంద్రం వద్దబుద్ధేటినాయుడు, మల్లికా, రజనీ, శాంతి, రాజేశ్వరి, నిర్మల అను 6 మంది చనిపోవడం, అందులో 5 గురు మహిళలు కావడం బాధాకరం అన్నారు. అధికారుల, పోలీసుల వైఫల్యం, సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా టిటిడి యాజమాన్యం,ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవాలి అని తులసి రెడ్డి, అన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, ఉత్తన్న, బద్రి,వేమయ్య, నాగరాజు, వెంకటేష్, మహబూబ్ బాషా, మధార్, వినయ్, సాయి, వెంకట్, తేజ, లడ్డు, హేమంత్ తదితరులు ఉన్నారు.

### శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో

# ముక్కోటి ఏకాదశి వేడుకలు

**పులివెందుల జనవరి 09 సూర్య న్యూస్:** పులివెందుల పట్టణంలో వెలసిన మధ్యరంగంగా ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి




వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి తెలిపారు. పదో తేదీ తెల్లవారుజాము నుంచి స్వామి వారి దర్శనం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. శాశ్వత రథోత్సవ ఉభయ దారులు, మహా కుంభాభిషేకం జరిపించిన మేడం వంశీయులు, దినేష్ మెడికల్ స్టోర్స్ అధినేత మేడం దినేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవిల కళ్యాణం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని వెల్లడించారు. అలాగే భక్తుల సహకారంతో మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న తీర్థప్రసాదాలను ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం గరుడ వాహనంపై స్వామివారు పులివెందుల పురవీధులలో భక్తులకు సందర్శనమిస్తారని ఆయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలన్నారు, 13వ తేదీన గోదాదేవి శ్రీ రంగనాథల కళ్యాణం సంక్రాంతి ఉత్సవాలు కూడా ఆలయంలో ఘనంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. ఈనెల 13వ తేదీన శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో శ్రీ గోదా మాత శ్రీరంగనాథ స్వాముల కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఈవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిన...

# వైఎస్ఆర్సిపి ప్రభుత్వం

**ఐదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్**

**జగన్ పై మండిపడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో జనవరి 09 సూర్య న్యూస్ :** గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను లూటీ చేసిందని, ఐదేళ్ల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆరోపించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం 32 మంది లబ్ధిదారులకు మంజూరు చేసిన రూ.63 లక్షల చెక్కులను ఏలూరు క్యాంపు కార్యాలయంలో మహేష్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ పై ధ్వజమెత్తారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం






పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని ఎంపీ ఆరోపించారు. ఫలితంగా ఈరోజు రాష్ట్రంలో నిధుల లేమి కారణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అవరోధంగా మారిందని తెలిపారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మహేష్ కుమార్ తెలిపారు. అలాగే స్మార్ట్ ఇండస్ట్రియల్ పార్కులు వస్తున్నాయని, ప్రభుత్వ భూములతో పని లేకుండా ప్రైవేట్ భూములను పారిశ్రామికవేత్తలే కొనుగోలు చేసి రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చేవారిని తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలో ఎక్కడా పెద్ద పెద్ద పరిశ్రమలు లేవని, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని పారిశ్రామికవాడగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. రానున్న రోజుల్లో జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, నూతన రైల్వే స్టేషన్ల మంజూరు వంటి అభివృద్ధి పనులపై దృష్టి సారించినట్లు ఎంపీ స్పష్టం చేశారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాల నియంత్రణకు ఫ్లై ఓవర్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ తెలిపారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న దృష్టికి తీసుకురావాలని, వాటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు.

### కనకదుర్గమ్మ, సర్వాయి పాపన్న గౌడ్

# విగ్రహాల తొలగింపుపై ఆందోళన

**కొవ్వూరు జనవరి 09 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని చిడిపి గ్రామంలోని చెల్లాయమ్మ చెరువు వద్ద ఉన్నకనకదుర్గమ్మ, మరియు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలు తొలగించడం పై బుధవారం నాడు స్థానికులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ మా



యొక్క మనోభావాలు దెబ్బ తీసేలా విగ్రహాలు తొలగింపునకు పాల్పడటం సరికాదన్నారు ఈ విగ్రహాలను తొలగింపు చర్యలు మానుకోకుంటే ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని తెలిపారు.ఈ విగ్రహాలను తొలగించే ఆలోచనను అధికారులు మరొకసారి ఆలోచించి తీసుకోవాలని స్థానిక ఆందోళనకారులు తెలిపారు.

# ప్రమాదవశాత్తు అగ్నికి ఇల్లు దగ్ధమైన కుటుంబాలకు ఆర్థిక సాయం

**దేవరపల్లి జనవరి 09 సూర్య న్యూస్ :** సుబ్బరాయపురంలో అగ్ని ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం అయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం ఇటీవల కాలంలో గోపాలపురం నియోజకవర్గం, దేవరపల్లి మండలం, సుబ్బరాయపురం గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు గ్రామంలో చాపల చంద్రమ్మ, మంద వెంకన్న, మంద రామయ్య మూడు ఇళ్ళు షాట్ సర్క్యూట్ వల్ల దగ్ధం అయ్యాయి. ఈరోజు మండల అధ్యక్షులు కాట్నం గణేష్ మరియు జనసేన పార్టీ గ్రామ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కలిసి ప్రథమ ఇల్లు గల చాపల చంద్రమ్మ 10,000/- నగదు, 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకుల అందజేయడం జరిగింది. అలాగే మంద వెంకన్న, మంద రామయ్య కూడా చెరో 2500/- నగదు చెరో 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొడ్డిగర్ల సువర్ణ రాజు మాట్లాడుతూ... గోపాలపురం నియోజకవర్గం లో ప్రజలకు





ఎలాంటి ఇబ్బందులు జరిగినప్పటికీ జనసేన పార్టీ తరపున కొంత ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆ కుటుంబానికి కొంత నిత్యవసర వస్తువులు కూడా ఇవ్వడం జరిగిందని చెప్పారు. కష్టం వస్తే జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాట్నం గణేష్ , కృష్ణంపాలెం గ్రామ సర్పంచ్ నాయుడు దుర్గాప్రసాద్ గ్రామ జనసేన అధ్యక్షులు పోసి వెంకటరత్నంఉపాధ్యక్షులు చాపల నాగరాజు , దేవరపల్లి జనసేన అధ్యక్షులు ప్రసాద్ శేషు , బల్లా రాము గంటా సురేష్, పల్లంట్ల పాండు, అయినాల నరసింహ మూర్తి, ఆకుల నాని, పల్లాంట్ల సతీష్, నాని, వివేక్, ప్రవీణ్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 10 జనవరి, 2025

# చంద్రబాబు సవితమ్మల... చిత్రపటలకు పాలాభిషేకం

**గోరంట్ల జనవరి 09 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు అధికారికంగా నిర్వహించాలని జిఓ ఇవ్వడం పట్ల వడ్డెర



సంఘం నాయకులు హర్షంవ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కాల్ నారా లోకేష్ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ. చిత్రపటలకు వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు కడప రామంజి అధ్యక్షత గురువారం నాడు పాలాభిషేకం. చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జయంతిని జనవరి 11 న అధికారికంగా నిర్వహించాలని జిఓ ఎంఎస్ .నెం 5. ను జరిచేయడం పట్ల వడ్డెర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.మంత్రి సవితమ్మ కృషితోనే రాష్ట్రంలో వడ్డెర కులస్తులకు ఓ గుర్తింపు వచ్చిందని మంత్రి చొరవతోనే ఓబన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జిఓ జరిచేయడంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కృషి ఎంతో ఉందని ఈ సందర్భంగా మంత్రి సవితమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కడప రామంజి, కుంచపు అమర్ నాథ్, రవి మోహన్, కృష్ణప్రసాద్, బాలకృష్ణ, రాంగయ్య, శిరగవాండ్లపల్లి పల్లపు మహేష్, రామాంజనేయులు,హనుమన్న, వెంకటేష్ , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### వేములపాడు లో ముందుగా సంక్రాంతి సంబరాలలో

# ముగ్గుల పోటీలు







**యాడికి జనవరి 09 సూర్య న్యూస్** మండలంలోని వేముల పాడులో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల 2 యందు సంక్రాంతి పండుగ సందర్భంగా ముందు గా ముగ్గుల పోటీలు కాలనీ వాసులు ఐన మహిళల కు ఏర్పాటుచేయడము జరిగింది.. తెలుగు వారి పవిత్రమైన పండుగ ఐన సంక్రాంతి విశిష్టత గురించి తెలియపరచడానికి, తెలుగు వారి యొక్క గొప్ప తనము తెలియ చేస్తూ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం ఆధునిక ప్రపంచం లో పాత తరము సంప్రదాయము లు గుర్తు చెయ్యాలని ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి మొదటి, రెండవ, మూడవ, నాల్గవ బహుమతులు గా చీరలు, పోటీల్లో పాల్గొన్న అందరికీ కౌన్సిలేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం నకు బహుమతుల దాత గా రామచంద్రారెడ్డి ఆర్థిక సహాయం అందించారు.. మండలవిద్యాధికారి మాట్లాడుతూ పిల్లలను రెగ్యులర్ గా స్కూల్ కి పంపి మంచిగా చదివించాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో మండలవిద్యాధికారి కాసప్ప సచివాలయం మహిళా పోలీసు దివ్య ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ శ్రీ నిది పాఠశాల కమిటీ ఛైర్మెన్ గడ్డం బాలాజీ వైస్ చైర్మన్ వరలక్ష్మి స్థానిక వార్డు సభ్యుడు కుళ్ళయప్ప సిఆర్పి నరేంద్రబాబు పాఠశాల ప్రధానోధ్యాయులు రవీంద్ర, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ మరియు తల్లులు పాల్గొన్నారు.

# ఫాతిమా షేక్ సేవలు మరువలేనివి

### ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ

**పత్తికొండ జనవరి 09 సూర్య న్యూస్** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో భారతదేశపు మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా విస్తృతంగా



పరిగణించబడుతున్న ఫాతిమా షేక్ 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు .మొదట ఫాతిమా విగ్రహానికి పూలమాల వేసి భ్రమరాంబ ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ మాట్లాడుతూ ఫాతిమా షేక్ సేవలు మరువలేనివి అన్నారు.భారతీయ విద్యావేత్త సంఘసంస్కర్తలైన జ్యోతిరావు పూలే ,సావిత్రిబాయి పూలేల తో కలిసి పని చేశారని ఆమె తెలిపారు. ఫాతిమా షేక్ దళిత పిల్లలకు విద్యను అందించడం అదేవిధంగా అణగారిన వర్గాలలో విద్యను వ్యాప్తి చేసే బాధ్యతను చేపట్టారు. బాలిక స్త్రీవిద్యకు అభివృద్ధి చేశారని ఆమె తెలిపారు. ఫాతిమా ఒక సామాజిక ఉద్యమకారిణి అన్నారు .నేటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

### మండల రెవెన్యూ కార్యాలయాన్ని తనిఖీ చేసిన

# ఆర్డిఓ కిడారి సందీప్ కుమార్



**సి బెలగల్ జనవరి09 సూర్య న్యూస్** మండల రెవెన్యూ కార్యాలయాన్ని కర్నూలు ఆర్డీవో కిడారి సందీప్ కుమార్ తనిఖీ చేశారు. సెలవులలో ఉన్న తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి స్థానంలో డిప్యూటీ తాహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న పురుషోత్తముడుకు పూర్తిస్థాయి తాహసిల్దార్గా అదనపు బాధ్యతలు అప్పగించిన సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆఫీసులో గల రికార్డులను, సిబ్బంది పనితీరును, పెండింగ్ భూమి సమస్యలను గుర్తించి, ముందుకు సాగాలని తెలిపారు. తదనంతరం అధికారుల పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి.బెళగల్ మండల తాసిల్దార్ పురుషోత్తముడు రీ సర్వే డిటి వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానం

### అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి:జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి కే విశ్వేశ్వర రెడ్డి

**గోపాలపురం జనవరి 08 సూర్య న్యూస్ :** రాజ్యాంగ నిర్మాతను బీజేపీ ప్రతిసారి హేళన చేస్తోందని,రాజ్యాంగానికి ఇది ఘోర అవమానమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీ కె విశ్వేశ్వరరెడ్డి మండిపడ్డారు.అమిత్ షా పై చర్యలు తీసుకునేంత వరకు కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని ఆయన అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలపై రాష్ట్రంలోని పార్టీలు టిడిపి, జెనసేన, వైకాపా స్పందించకపోవడం వారి ద్వంద వైఖరికి నిదర్శనం, ఈ పార్టీలకు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అంబెద్కర్ గుర్తొస్తాడు ఆయన పేరుని వాడుకుంటారు. గోపాలపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టపర్తి రామ్మోహనరావు ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు లోకసభ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా డా. బి.ఆర్ అంబేద్కర్ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ గోపాలపురం చెకపోస్ట్ సెంటర్లోని అంబెద్కర్ విగ్రహం వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమం లిమండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టపర్తి రామ్మోహనరావు ఆధ్వర్యంలో చేపట్టారులి ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు లిటికే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూలి అంబేద్కర్‌ను హేళన చేస్తే ఊరుకోబోమని ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు లిఅసమానత్వం వ్యవస్థల్లో ఉన్నా, సమాజంలో ఉన్నా, మనుషుల మనస్తత్వంలో ఉన్నా దాన్ని సవాల్ చేసే పేరు అంబేద్కర్ అని విశ్వేశ్వరరెడ్డి కొనియాడారు. అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ ఈ మధ్య అంబేద్కర్ పేరు జపించడం ఫ్యాషన్ అయిపోయిందని . అన్నిసార్లు భగవంతుడి పేరు గనక తలుచుకుంటూ ఉంటే, రాబోయే ఏడేడు జన్మల్లో స్వర్గం ప్రాప్తించేది!అని అన్నటువంటి అమితాషా వ్యాఖ్యలపై విశ్వేస్వరరెడ్డి ఘాటుగా స్పందించారు %-% లి"పాపాలు చేసినవాళ్లే పుణ్యం కోసం అమిత్ షా మాదిరిగా అంగలారుస్తారని విమర్శించారు. దేశ ప్రజలు,




రాజ్యాంగ పరిరక్షణ గురించి తపించే వాళ్ళు అంబేద్కర్ పేరునే తలుస్తూ ఉంటారు అని విశ్వేశ్వరరెడ్డి అన్నారు.స్వర్గం, నరకం, దైవం లాంటి వాటిని ఎందుకు నమ్ముతున్నాడూ? ఇక్కడ, పార్లమెంటులో స్వర్గం గురించి మాట్లాడిన అమితా షా గురించి మాత్రమే కాదు. అలాంటి భావజాలంతో వ్యవహరిస్తున్న మోడీ బిజెపి పై ప్రజలు ఆలోచనలో పడ్డారని అన్నారు . పార్లమెంటు నిండు సభలో అమితా షా రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేయడం ఈ దేశ ప్రజలకు నచ్చలేదు కాబట్టే పార్లమెంటు ఆవరణలోనే నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయని విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. మన రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని ప్రవేశపెట్టాలనుకున్న ఆరెస్సెస్ %-% బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో తగినంత మెజారిటీ రాకపోవడం పై అసహనంగా ఉంది కాబట్టి . రాజ్యాంగాన్ని మార్చాలని అనుకున్న తమ కల నేరవేరడం లేదన్న అక్కసుతో ఉంది అనడానికి అంబేద్కర్‌పై వెళ్ళగక్కుకున్న అమిత్ షా మాటలే నిదర్శనమని ఈ దేశానికి అన్యాయం జరుగుతుంటే రాహుల్ గాంధీ చూస్తూ ఊరుకోదని విశ్వరశ్వరరెడ్డి అన్నారు.ఏ అనుభవం ఉందని, క్రికెట్ గురించి అతనికేం తెలుసునని అమిత్ షా తన కొడుకు జై షాకు క్రికెట్ బోర్డును అప్పగించాడు అని విశ్వేశ్వరరెడ్డి ప్రశ్నించ్చారు.గుజరాత్ మారణ హెూమానికి ప్రధాని మోడీ జవాబు చెప్పడు. మణిపూర్ మారణ హెూమానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించదు. అసలు మణిపూర్ ఈ దేశంలోని భాగం కాదన్నట్టుగా వ్యవహరిస్తారు. అక్కడ మహిళల్ని నగ్నంగా ఊరేగించడం లాంటి పరిణామలను చూస్తుంటే భారతదేశంలో ఉన్నమా లేక పాకిస్థాన్ లో ఉన్నామా అని అనుమానం కలుగుతుందని విశ్వేశ్వరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో స్వాతంత్ర్య స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్న ప్రతి భారతీయుడు ఆరాధించే వ్యక్తి బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ అని ఆయన పేరు పలకడానికి గుండె, పెదాలూ ఉవ్విళ్ళూరు తుంటాయని అలాంటి అంబేద్కర్‌ను అగౌరవ పరచడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుం దని అమితాషాకు, ఆయన పార్టీ వారికీ ఇష్టం ఉన్నా లేకున్నా ఈ దేశ ప్రజల్లో అత్యధికులు అంబేద్కర్ పేరును స్మరిస్తూనే ఉంటారు ,అని అంబేద్కర్‌ను కాంగ్రెస్ వారే గౌరవించలేదని అమిత్ షా అండ్ బిజెపి పార్టీ ఎంత గొంతు చించుకున్నా అదంతా వృధా అని విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మార్టిన్ లుతార్,పీసీసీ సభ్యులు జ్యేష్ఠ సతీష్ బాబు, గన్నిన రామారాయుడు,విల్లూరి రమేష్,కౌలురి రతన్ రాజు,కౌలురి బాబాజీరావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సునీల్, ఫ్రాన్సిస్, గుల్ల ఏడుకొండలు,చిన్నం మురళీకృష్ణ, మేడవరపు భద్రరావు,కాకర్ల హరిబాబు,వెలగ రామకృష్ణ,ఆలపాటి రామ్మోహనరావు,డాక్టర్ వాడయర్, మొత్తా షారదా,బోనిగే రాంబాబు, పాలకుర్తి ప్రభాకర్ చౌదరి,గుత్తికొండ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### చెత్తను వేరు చేసే మిషన్ పరిశీలించిన

# మున్సిపల్ కమిషనర్



**పులివెందుల జనవరి 09 సూర్య న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కదిరి రోడ్ లో ఉన్న కంపోస్ట్ యార్డులో గురువారం నూతనంగా ఏర్పాటు చేస్తున్న చెత్తను వేరు చేయు మిషన్ ను మున్సిపల్ కమిషనర్ రాముడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ లో ఎటువంటి సాంకేతి సమస్యలు రాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కానీ వద్దు

**గోరంట్ల జనవరి 09 సూర్య న్యూస్** మండల పరిధిలోని బూదిలి గ్రామ రెవిన్యూ పొలంలో ప్రభుత్వ భూమిని కొందరు పట్టా భూమిగా మార్చుకున్నారని, ఆ భూమి అన్యాక్రాంతం



కాకుండా కాపాడాలని గోరంట్ల తహసిల్దార్ మారుతి కి బూదిలి లక్ష్మీపతి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బూదిలి లక్ష్మీపతి మాట్లాడుతూ బూదిలి గ్రామం రెవిన్యూ కులంలోని సర్వే నెంబర్ 635 -3 విస్తీర్ణంలో 3.80 సెంట్ల ప్రభుత్వ భూమిని బూదిలి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమంగా వెబ్ ల్యాండ్ నందు నమోదు చేయించుకున్నారని కావున అధికారులు తమ రెవెన్యూ పొలం రికార్డులను పరిశీలించి అక్రమంగా ఆన్లైన్ నందు ఎక్కించుకున్న ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం అవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూదిలి లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

### సిఎం బాబు...మా వడ్డెర్ల బాంధవ్యాన్ని బలపరచిన

# భాగ్యవంతుడు...!

**జనవరి11న వడ్డెర ఓబన్న జయంతిని అధికారికం గా ప్రకటన జారీ చేసిన వైనం**

**కూటమి ప్రభుత్వం పై రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర్లు హర్షాతిరేఖాలను వ్యక్తం చేస్తున్న వైనం**

**సీఎం, బాబు, మంత్రి లోకేష్ ల మేలులు మరువలేనివి -రాష్ట్ర వడ్డెర నాయకుడు దేరంగుల ముత్యాలు**

**చిన్నగొట్టిగల్లు జనవరి 09 సూర్య న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర




వ్యాప్తంగా ఉన్న వడ్డెర జాతుల బాంధవ్యాలను బలపరిచిన భాగ్యవంతుడని రాష్ట్ర వడ్డెర నాయకుడు దేరంగుల ముత్యాలు పేర్కొన్నారు. గు రువారం స్థానిక విలేకరుల సమావే శంలో వడ్డెర నాయకుడు దేరంగుల ముత్యాలు మాట్లాడుతూ వడ్డెర కులాని కి చెందిన ఒడ్డే ఓబన్న జయంతిని అధికారకంగా జీ.వో.ను ప్రకటన చేసినందుకు తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు, వడ్డే ఓబన్న స్వాతంత్ర సమరయోధుడు బ్రిటీష్ వారిని తరిమి కొట్టడంలో వడ్డే ఓబన్న పాత్ర చాలా కీలకం అన్నారు.గతంలో ఏ ప్రభుత్వం గాని,ఏ రాజకీయ పార్టీలు గాని వడ్డెర జాతులను పట్టించుకున్న పాపానపోలేదన్నారు.వడ్డెర కులస్తులు పడుతున్న కష్టాలను వడ్డెర జాతి బిడ్డలకు బంగారు భవిష్యత్తు నివ్వాలని సి ఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ లు వడ్డెరలకు చేస్తున్న మేలులు మరువలేనివని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర్లకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చేలా పదవులలో అవకాశం కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా చేయడానికి సహకరించిన బీసీ మంత్రివర్యులు సబితమ్మ, యువకిశోరం మంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర కులస్తులు వడ్డే ఓబన్న జయంతిని జనవరి 11వ తేదీన అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.వడ్డెర కులాలు కూటమి ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలబడుతామని హామీ ఇచ్చారు. ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ ఏ వడ్డెర కులస్తునికి అన్యాయం జరిగినా పోరాటాలు కు నిలబడతామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వడ్డెరలు ఐక్యమత్యంతో ఏకమై వడ్డెర జాతుల అభ్యున్నతి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

### శ్రీ విద్యాధరి విద్యాసంస్థ లో ఘనంగా...

# ముందస్తు సంక్రాంతి సంబరాలు

**పులివెందుల జనవరి 09 సూర్య న్యూస్:** ఆంగ్ల నూతన సంవత్సరం లో తెలుగువారి తొలి పండుగ, పాడిపంటలు ఇంట వెల్లివిరిసే సందర్భంగా,సకుటుంబ సపరివార సమే తంగా, బంధుమిత్రులతో, స్నేహితులతో కలసి సంబరంగా జరుపుకొనే సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకలు పులివెందుల పట్టణంలోని శ్రీ విద్యాధరీ పాఠశాలలో బుధ వారం జనవరి 8వ తేదీన ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పండుగ యొక్క ప్రాశస్త్యాన్ని, సంస్కృతీ సాంప్రదాయాలను, నేటి తరం చిన్నారులకు పాఠశాల స్థాయినుండే తెలపాలనే మంచి ఉద్దేశ్యంతో ఈ ముందస్తు ఉత్సవాలను ఎంతో సంబరంగా, ఆడంబరగా నిర్వహించడం జరిగిందని పాఠశాల సీ.ఈ.ఓ. డి.భాను ప్రకాశ్, కరెస్పాండంట్ పి. నాగరాజు తెలియజేసారు. ఈ ముందస్తు పండుగ ఉత్సవాలలో భాగంగా, పేడతో ప్రాంగణాన్ని అలికి అందమైన రంగు రంగుల ముగ్గులతో,




గాలిపటాలతో, పచ్చటి మావిడాకులు, మరియు బంతిపూల తోరణాలతో, పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించి, గ్రామీణ వాతావరణాన్ని తలపించే సెట్టింగులను వేసి, భోగిమంటలు వెలిగించి వాటిచుట్టూ సంప్రదాయ నృత్యాలు చేయడం, భోగిపళ్ల తో చిన్నపిల్లలకు తలంటు పోయడం, కుండలో పాలు పొంగించి, బియ్యం, బెల్లం వేసి పొంగలి చేయడం, హరిదాసుల, సోదెమ్మల వేషాలు, వంటి సాంప్రదాయ బద్ధమైన అనేక కార్యక్రమాల నిర్వాహణతో పాటు, అనేక సంక్రాంతి పాటలకు విద్యార్థినీవిద్యార్థుల నృత్య ప్రదర్శనలు అన్నీ కనులవిందుగా సాగాయి. ఈ కార్యక్రమాలన్నింటిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ తెలియజేస్తూ అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ రేసులో

# పలువురు ఆశావహులు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 09 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ రేస్ లో పలువురు పోటీ పడటం తెలిసిన విషయమే.జగ్గయ్యపేట నియోజకవర్గంలో








నామినేటెడ్ పోస్ట్ అయిన మార్కెట్ యార్డ్ ఎస్సీ రిజర్వుడు కావడంతో నియోజకవర్గం లోని బలుసుపాడు గ్రామానికి చెందిన అమ్మనబోయిన రాణి,పట్టణానికి చెందిన మల్లెల సీతమ్మ, రావిరాల గ్రామానికి చెందిన ఇనపనుర్తి రాజు సతీమణి చిల్లకల్లు గ్రామానికి చెందిన కారుపాటి డేవిడ్ సతీమణి మణి కుమారి,పెనుగంచిప్రోలు నవాబుపేట గ్రామానికి చెందిన జాహ్నవి,కన్నెవీడు గ్రామానికి చెందిన ఆదిమల్ల రమేష్ సతీమణి ప్రసన్నకుమారి చైర్మన్ పదవి ఆశిస్తున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,గ్రామాలలో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని నిర్ణయించారు.చైర్మన్ రేస్ లో ఉన్న వ్యక్తి మినిమం 10వ తరగతి చదవాలని నిబంధనం ఉంది.రమేష్ సతీమణి బిఏ చదువుకున్న వ్యక్తి ఇదే కాకుండా గత 25 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కోసం ఎన్ని ఇబ్బందులైనా అప్పటి పాలకులతో భయపడకుండా పార్టీ కోసం రమేష్ తండ్రి అయిన ఆదిమల్ల గణేష్ తల్లి సత్యవతి పార్టీ కోసం పనిచేశారు.తల్లిదండ్రుల మరణాంతరం కూడా ఆదిమల్ల రమేష్ పార్టీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు .పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇదే కాకుండా స్వచ్ఛంద సంస్థ ద్వారా తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ మనుగడకు పార్టీ నుండి ఎలాంటి పారితోషకం తీసుకోకుండా పార్టీ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తూ మండల పార్టీ మరియు మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ల దృష్టిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు కాబట్టి చైర్మన్ ఆమె కావొచ్చని పలువురు భావిస్తున్నారు.ఇలా ఉండగా చైర్మన్ రేస్ లో పోటీ పడుతున్న వారిలో అమ్మనబోయిన రాణి జెడ్పిటిసిగా పదవి పొందారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మల్లెలకొండ సతీమణి సీతమ్మ అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తున్నారు రావిరాల గ్రామానికి చెందిన ఇనపనుర్తి రాజు సతీమణి ఆశ వర్కర్ గా, పనిచేస్తున్నారు.చిల్లకల్లు గ్రామానికి చెందిన కారుపాటి డేవిడ్ సతీమణి మణికుమారి చిల్లకల్లు గ్రామ సర్పంచిగా గతంలో పదవి పొందారు. కన్నెవీడు గ్రామానికి చెందిన ఆదిమల్ల రమేష్ సతీమణి 2021 ,లో వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామంలో అప్పటి పాలకమండలి వారితో ఎన్ని ఇబ్బందులకు గురైన తెలుగుదేశం పార్టీ తరఫున ఎంపీటీసీగా నిలబడ్డారు. గ్రామంలో మొత్తం ఓట్లు 1651, 1561. ఓట్లు పోలయ్యాయి, ప్రసన్న కుమారికి సుమారు 600 ఓట్లు పడ్డాయి, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆది మల్ల రమేష్ కుటుంబం పార్టీ నమ్ముకుని ఉన్నారు 35 సంవత్సరాల నుంచి ఎలాంటి పదవి పొందలేదు.ఇప్పుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ మహిళా రిజర్వేషన్ కావడంతో అన్ని రకాలుగా అర్హత ఉన్నది కాబట్టి రమేష్ సతీమణి ఇవ్వడం సమంజసం అని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని అధిష్టానం పార్టీ కొరకు కష్టపడి పనిచేసిన రమేష్ కుటుంబానికి చైర్మన్ పదవి ఇవ్వాలని పలువురు టీడీపీలో కూడా కోరుతున్నారు. రమేష్ సతీమణి ప్రసన్న కుమారికి కూడా మాజీ ఎమ్మెల్సీ తొండపు జనార్ధన్ ,నెట్టెం రఘురాం,శ్రీరాం తాతయ్య ఆశీస్సులు బాగా ఉన్నట్లు వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు కన్నెవీడు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆమెకు మద్దతుగా తెలియజేశారు.

### సాంప్రదాయాలను కొనసాగించలేక

# కళాకారులు అవస్థలు

**ఆదునిక పుంతలు తొక్కుతున్న సంప్రదాయాలు**

**ఆత్రేయపురం జనవరి 09 సూర్య న్యూస్** సాంప్రదాయాలను కొనసాగించలేక కళాకారులు అవస్థలు పడుతున్నారు. సంక్రాంతి నెల మొదలైంది అంటే హరిదాసుల





సందడి కళాకారుల సందడి అంతా ఇంతా కాదు కోడి తెల్లవారుజామున కుయ్యకముందే హరిదాసు వారి గానంతో పాడుతూ ప్రజలను నిద్ర లేపుతూ వీధి వీధి తిరుగుతూ తాత ముత్తాతల నుండి వస్తున్న ఆనవాయితీని కొనసాగించేవారు. అయితే ఇప్పుడున్న కాలంలో హరిదాసులు హిందూ సంప్రదాయ ఆనవాయితీని కొనసాగించేందుకు అవస్థలు పడుతున్నారు. అక్షయపాత్ర నెత్తిన పెట్టుకుని ఒక చేత్తో తంభూర చేతపట్టి మరో చేతితో చిడతలు వాయించుకుంటూ తన స్వర గానంతో సంకీర్తనలు పాడుకుంటూ వీధి వీధి తిరుగుతూ ప్రతి గుమ్మం వద్దకు వెళ్లి హరిదాసు కనిపించేవారు.హరిదాసు గానం వినగానే బయటకు వచ్చి తమకు తోచిన దానం ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పద్ధతి పోయింది.మారిన ఆధునిక యుగంలో మోటారు వెహికల్ పై అక్షయపాత్ర అమర్చుకుని రికార్డింగ్ పాటలతో రయ్ రయ్ మంటూ హరిదాసు వచ్చుచున్నారు.హరిదాసులో అప్పటికల కనిపించడం లేదని హరిదాసుతో మాటామంతి కలపగా్ న్న పూర్వపు సాంప్రదాయాల మాదిరి కాలినడకన వీధి వీధికి తిరిగి ఇంటింటికి వెళ్ళటం చాలా కష్టతరంగా ఉందని హరిదాసు చెప్పారు.అప్పటికి ఇప్పటికీ గ్రామాలు పెద్దవి అయినాయి. వీధులు పెరిగాయి. జనం పెరిగారు. కాలినడకన తిరగడానికి మాకు ఓపికలు తగ్గాయి. శరీరం సహకరించడం లేదని అందువలన ఆధునిక పద్ధతులను అవలంబించి వస్తుందని హరిదాసు తెలిపారు. బలి చక్రవర్తి పరిపాలన కాలంలో వామన అవతారంలో కృష్ణ పరమాత్ముడు దానం కోసం బలి చక్రవర్తి ఇంటికి వస్తాడు.మూడు అడుగుల దానం కోరతాడు. దానవిచ్చే క్రమంలో బలి చక్రవర్తి బలైపోతాడు. దానానికి మెచ్చిన శ్రీకృష్ణ పరమాత్ముడు బలి చక్రవర్తిని వరం కోరుకోమనగా.. ధనుర్మాసం నెల అంతా పరిపాలన నాదై ఉండాలి. ఏ లోటు లేకుండా సిరి సంపదలతో భోగభాగ్యాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని బలి చక్రవర్తి కోరతాడు. ఆ వరంలో భాగంగానే హరిదాసుల సంకీర్తనలు గంగిరెద్దుల విన్యాసాలు ఆటపాటలు భోగభాగ్యాలతో ధనుర్మాసం నెల అంతా కొనసాగుతుంది.ధనుర్మాసం ప్రారంభం కాగానే హరిదాసు రాకతో సంక్రాంతి సందడి నెలకొంటుందని హరిదాసు తెలిపారు. సంక్రాంతికి మొదటి అతిథిగా హరిదాసు విచ్చేస్తారు. హిందువుల పండగలలో ప్రత్యేకత కలిగిన పండగ సంక్రాంతి.పాడిపంటల సిరి సంపదలతో రంగురంగుల ముగ్గులు హరివిల్లులతో రకరకాల పిండి వంటలతో సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్నా సంక్రాంతికి పిచ్చేస్తారు. కొత్త అల్లుళ్ల రాకతో సంక్రాంతి సందడి మరింత రెట్టింపు అవుతుంది.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సాంప్రదాయాలు కొనసాగాలని కోరుకుందాం.

# నెమకల్లు జడ్పీహెచ్ పాఠశాలలో త్రాగునీరు సమస్య

**నిరుపయోగంగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆర్ఓ ప్లాంట్... రాత్రి సమయంలో స్కూళ్లలోకి దుండగులు**

**పోలీసులకు ఫిర్యాదు ఇచ్చానంటున్న ప్రధానోపాధ్యాయుడు...వాచ్మెన్ పనితీరుపై అయోమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు**

**చిప్పగిరి జనవరి 09 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ గత ఆరు నెలల నుండి




మరమ్మతులో ఉండటంతో విద్యార్థులు త్రాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలిసినప్పటికీ జిల్లా కలెక్టర్ హెచ్ఎంల సమావేశంలో పాఠశాలలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించి నప్పటికీ నేమకల్లు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కలెక్టర్ ఆదేశాలు అమలు కావడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆరో ప్లాంట్ మరమ్మతుకు నోచుకోక విద్యార్థుల తాగునీటి సమస్య రోజులు గడుస్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కావడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఒకరోజు కాదు రెండు రోజులు కాదు లేక వారం రోజుల కాదు నెలలు తరబడి విద్యార్థులకు త్రాగునీరే లేక ఇంటి దగ్గర నుండే బాటిల్ ద్వారా తెచ్చుకుంటున్న దుస్థితి చిప్పగిరి మండలం నెమకల్లు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో చోటుచేసుకుంది. ఈ విషయంపై పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుని వివరణ కోరగా జిల్లా కలెక్టర్ చెబుతారు అంతే...డబ్బులు ఎక్కడ నుండి వస్తాయి... ఊరికే కలెక్టర్ మీటింగ్లో చెబితే సరిపోతుందా...? అని కలెక్టర్ ఆదేశాలను హెచ్ఎం తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు



చొరవ తీసుకొని త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

**రాత్రి సమయాల్లో స్కూల్ లోకి దుండగులు...** నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాత్రి సమయంలో గత నాలుగు రోజుల క్రితం పాఠశాల ఆవరణంలోకి వెళ్లి తరగతి గది తాళాలను పగలగొట్టి డిజిటల్ టీవీ ఓపెన్ చేసి, అసభ్యకరమైన బొమ్మలను చూసి వెళ్లినట్లు నేమకల్లు గ్రామస్తులు విలేకరులకు తెలిపారు. దీంతో గురువారం విలేకరులు వెళ్లి పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని ప్రశ్నించగా, సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తూ, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని...! ఎంఈఓ కు సమాచారం అందించామని...!తప్పుడు సమాచారం విలేకరులకు తెలిపారు. ఈ విషయంపై వెంటనే ఎంఈఓ సావిత్రికి పాత్రికేయులు చరవాణి ద్వారా వివరణ కోరగా.. తమకు ప్రధానోపాధ్యాయుడు ఎలాంటి సమాచారాన్ని ఇవ్వలేదని ఎంఈఓ వివరణ ఇచ్చారు. నేమకల్లు జడ్పీహెచ్ పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వకుండా దాచిపెడుతున్న ప్రధానోపాధ్యాయుడిపై జిల్లా



కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని నేమకల్లు గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా పాఠశాల మెయింటెన్స్ నిధులను నిబంధనలకు విరుద్ధంగా తన సొంత ఖాత కు మళ్లించినట్లు సమాచారం...! ప్రభుత్వం పంపిన నిధులను తన అకౌంట్ కు వేసుకొని డ్రా చేశాడని, కానీ ఆర్వో ప్లాంట్ మరమ్మత్తు చేయ కుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని విద్యార్థులు, తల్లిదండ్రులు బహిరంగంగా ఆందోళన వ్యక్తం చేశారు. నేమకల్లు జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి అవినీతి, అక్రమాలపై మరియు ఇటీవల గేటు తాళాలు పగలగొట్టి దుండగులు ప్రవేశించి మద్యం సేవించి, డిజిటల్ టీవీ ఓపెన్ చేసి వ్యవహరించిన శైలిపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా రాత్రి వేళలో విధులు నిర్వహించాల్సిన నైట్ వాచ్మెన్ పనితీరుపై విద్యార్థులు విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

### వైకుంఠ ఏకాదశి దర్శనాలకు

# పటిష్ట ఏర్పాట్లు

**భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు**

**ఆలయాల ఈవోలతో నిరంతరం సమీక్షిస్తున్నాం : జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ**



**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 09 సూర్య న్యూస్ :** విజయవాడ లో శుక్రవారం ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి దర్శనాలకు పటిష్ట ఏర్పాట్లు చేశామని భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబుతో కలిసి వివిధ ఆలయాల ఈవోలు, దేవాదాయ, రెవెన్యూ, పోలీస్ తదితర సమన్వయ శాఖల అధికారులతో కలెక్టరేట్ నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వైకుంఠ ఏకాదశి దర్శనాలకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు.భక్తులకు సులభంగా దర్శనాలు జరిగేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన వేల్పుల దంపతులు



**జగ్గయ్యపేట జనవరి09 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ నెడ్ క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి దంపతులు గురువారం గౌరవపూర్వకంగా కలిశారు.తన ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉంటాయని, అండగా తానున్నానని ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని జగన్ మోహన్ రెడ్డి భరోసా ఇచ్చినట్లుగా వారు తెలిపారు.తమ పట్ల జగన్మోహన్ రెడ్డి చూపిన ప్రేమమాభినాలకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని,జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయ్యేంతవరకు ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఇబ్బందులు వచ్చినా, తాము భరిస్తామని రవికుమార్,పద్మ ఈ సందర్భంగా తెలియ జేశారు.

### సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించిన

# మదర్ తెరిసా హైస్కూల్

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 09 సూర్య న్యూస్** విజయవాడ నగరం నగరంలో కస్తూరిబాయ్ పేట నందు మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో అంగరంగ వైభవంగా సంక్రాంతి



సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి పాఠశాల టీచర్లు పండుగ సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సంక్రాంతి విశిష్టతను వివరించారు.సంక్రాంతి అనేది భారతీయ సంస్కృతిలో ఒక ప్రధాన పండుగగా భావించబడుతుందని ఇది ప్రతి ఏడాది జనవరి 14 లేదా15న జరుపుకుంటారని సంక్రాంతి పండుగను ప్రధానంగా రైతుల పండుగగాపరిగణిస్తారని,ఇది పంటల కాలం ముగిసిన తర్వాత జరుపుకునే పండగని.సందర్భంలో స్కూల్ టీచర్స్ సంక్రాంతి విశిష్టత విశిష్టతను కంటికి కట్టినట్టుగా విద్యార్థులతో చేయించినారు.సంక్రాంతి సమయంలో సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడని.దీన్ని"మకరసంక్రాంతి"అంటారని,ఈ కాలం నుండి రాత్రులు చిన్నవిగా,రోజులు పెద్దవిగా మారుతాయని. అంతేకాకుండా రైతులు కొత్త పంటలను కోసి,ఆ పంటలతో పండుగను జరుపుకుంటారని. ఈ పండుగను మూడురోజుల పాటు జరుపుకుంటారని. భోగి, సంక్రాంతి, కనుమ. పాత వస్తువులను వదిలిపెట్టి కొత్త జీవితాన్ని ఆహ్వానించడానికి భోగి మంటలు వేస్తారని,పండుగ ప్రధాన రోజు పూజలు చేసి,కొత్త పంటలతో వంటలను తయారు చేస్తారని.ఇల్లు,పశువులపూజచేసి,బంధువులను కలుస్తారని మహిళలు ఇళ్ల ముందు రంగవల్లులను అలంకరిస్తారని పసుపు,గోధుమ పిండితో గోబెమ్మలు చేసి,వాటికి పూజలు చేస్తారని,గ్రామాల్లోమాత్రం,గంగిరెద్దులు,హరిదాసులు సందడి చేస్తారని. పతంగులు ఎగరడం ముఖ్య ఆనందకార్యం కార్యమని.సంక్రాంతి పండుగ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతిక అని ఈ పండగ ప్రకృతితో సమన్వయాన్ని నేర్పుతుందని ఈపండుగ ద్వారా బంధుత్వం,సామాజిక సమైక్యత పెంపొందించడానికి అందరు ప్రయత్నిస్తారని స్కూల్లో ఉన్నటువంటి విద్యార్థులకు అందరికీ కంటికి కట్టినట్టుగా విద్యార్థులతో టీచర్స్ అంగరంగ వైభవంగా చేయించినారు.ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# రంగవల్లులు సంప్రదాయానికి ప్రతిబింబాలు

**ఆట పాటలుంటేనే పండగ సందడి..ముందస్తు సంక్రాంతి వేడుకలు**

**మహానంది జనవరి 09సూర్య న్యూస్:** సంక్రాంతి అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది ముగ్గులు ఆ తర్వాత గొబ్బెమ్మలు,



భోగిమంటలు, గాలిపటాలు, గంగిరెద్దులు, భోగిమంటలతో మొదలై ముక్కనుమ వరకు తెలుగువారి లోగిల్లు రంగురంగుల ముగ్గులతో ముస్తాబవుతాయి అని మహానంది మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని అన్నారు. మహానంది మండలం ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి సంబ రాలు ఆమె పాల్గొన్నారు. సనాతన సంప్రదాయాలు వర్తమా నానికి, విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహించామని అని మహానంది మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య అన్నారు. మహా నంది మండలం ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు కోలా హలంగా సాగాయి. ఆద్యంతం గ్రామీణ భారతం కళ్ళ



ముందు సాక్షత్కరించింది. కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేస్తూ విద్యార్థులు ఉత్సాహంగా వేడుకలు పాలుపంచుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణ రావు ఆధ్వర్యంలో గురువారం ఈ వేడుకలకు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆటపాటలు లేకుండా సంక్రాంతి సంబరాలను ఊహించలేము అని ఆయన అన్నారు.పాఠశాల ఆవరణంలో రంగుల లోగిలిగా మారింది. గంగిరెద్దు అలంకరణ , హారిదాసు వేషధారణ వేసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గాలిపటాలు ఎగిరే వేశారు. గొబ్బెమ్మల ముచ్చట్లు




భోగిమంటలు వేసి పల్లె వాతావరణం గుర్తుకు తెచ్చారు. ఆధునికత, శాస్త్రీయ నృత్యాలతో ఊరు తులుగించారు. చెక్కభజన, కోలాటం, నాటకాలు రక్తి కట్టించాయి అనంతరం నిర్వహించిన ఆటల పోటీల్లో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహానంది మండలం ఎంపీడీవో మహమ్మద్ దోలా, వైస్ ప్రిన్సిపల్ పీర్ భాష, పాఠశాల ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి, నీలం వెంకటేశ్వర్లు, మౌనిక, శైలజ, శ్రీకళ, అసిఫా భాను, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్స్ గుర్తింపు మేళా



**జగ్గయ్యపేట జనవరి 09 సూర్య న్యూస్** ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త మరియు వాక్ టు వర్క్ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణం లోని మహిళా సంఘాలలోని సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులలో ఎవరినైనా సర్వీస్ ప్రొవైడర్స్ గా గుర్తించడానికి మెప్మా ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్స్ గుర్తింపు మేళాను గురువారం స్థానిక పురపాలక సంఘ భవనంలో నిర్వహించారు.వచ్చిన వారిలో 50 మందిని సర్వీస్ ప్రొవైడర్స్ గా రిజిస్టర్ చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రామ్మోహన్ రావు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు పట్టణ సమాఖ్య అధ్యక్షులు, మరియు రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




**కొవ్వూరు జనవరి 09 సూర్య న్యూస్ :** కొవ్వూరు మండలం కాపవరం సమీపంలోని గోవర్ధనగిరి మెట్ట వద్ద గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి హైవే పోలీసులు క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు మృతుడు గోపాలపురానికి చెందిన కె. వెంకటేశ్వరరావుగా గుర్తించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సౌత్ ఇండియాకు ఎంపికైన జెడ్పీ పాఠశాల టీఎల్ఎం



**మణుగూరు జనవరి 09 సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో మణుగూరు జెడ్పి కో ఎడ్యుకేషన్ పాఠశాలకు చెందిన బయో సైన్స్ ఉపాధ్యాయుడు కె పరమయ్య ప్రదర్శించిన నమూనా సౌత్ ఇండియాకు ఎంపికైంది.ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే అనిరుద్ జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయిల చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నారు.ఈ ప్రదరనకు 33జిల్లాల నుండి 48 నమూనాలు ప్రదర్శించగా.. పరమయ్య తయారు చేసిన టిఎల్ఎం నమూనా తృతీయ స్థానంలో నిలిచి పాండిచ్చేరిలో జరిగే సౌత్ ఇండియా ప్రదర్శనకు ఎంపికైంది. సౌత్ ఇండియాకు ఎంపికైన టీఎల్ఎం నమూనాను తయారు చేసిన ఉపాధ్యాయుడు పరమయ్యను జిల్లా సైన ర్స్ అధికారి చలపతిరావు, కో ఆర్డినేటర్ సంపత్, మణుగూరు ఎంఈఓ స్వర్ణజ్యోతి, జెడ్పి కో ఎడ్యుకేషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగశ్రీ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**హిందూపురం జనవరి 09 సూర్య న్యూస్** స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ముందస్తు సంక్రాంతికి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండుగ సెలవుల దృష్ట్యా ముందస్తుగా నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రగతి ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు కలిసి పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల సిబ్బంది సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల వంటకాలను తయారుచేసుకుని విద్యార్థులతో కలసి ఆరగించారు. సిబ్బంది, విద్యార్థులు కలిసి భోగిమంటల చుట్టూ జానపద గీతాలకు సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. మహిళా అధ్యాపకులకు, విద్యార్థినులకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో ముస్లిం యువతులు సైతం పాల్గొని మతసామరస్యాన్ని చాటిచెప్పారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపల్ డా. యమ్. ప్రగతి, కార్యక్రమం ముఖ్య అతిథి, సామాజిక కార్యకర్త రూపలేఖ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులంతా తమ తమ గ్రామాలలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులతో కలిసి సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు. పండగ పేరుతో జరుపుకునే సాంప్రదాయాలను, కట్టుబాట్లను అనుసరిస్తూనే విద్యార్థి యువత వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, కళాశాల అధ్యాపకులు యశోదాదేవి, రమేష్, శ్రీలక్ష్మి, రవినాయక్, సుమంగళి, పార్వతి, భోజప్ప, శ్రీధర్, సరస్వతి, ప్రకాశరావు, అశ్వర్థప్ప, సుబ్బరాయుడు, రంగనాయకులు, మారుతిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, విద్యార్థినులుతదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా రావూరి రామచంద్రయ్య

**మహబూబాబాద్ జనవరి 09 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అండ్ ఉమెన్ సేఫ్టీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీం రావూరి రామచంద్రయ్యను



తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించారు.నాపై విశ్వాసం ఉంచి నాకు ఈ పదవిలో నియమించిన సయ్యద్ అబ్దుల్ కరీం కి రామచంద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామ చంద్రయ్య మా ట్లా డుతూ రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం,హ్యూమెన్ లీగల్ అడ్వైజ్ ద్వారా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్థుందని,మహబూబాబాద్ జిల్లా హ్యూమన్ రైట్స్ ఉమెన్స్ సేఫ్టీ నూతన లీగల్ అడ్వైజ్ టీం ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు వారు తెలిపారు.హ్యూమన్ రైట్స్ స్టేట్ లీగల్ అడ్వైజర్ రహీం పటేల్ సివిల్ హైకోర్టు సీనియర్ న్యాయవాది హ్యూమన్ రైట్స్ కేసులు టేక్ అప్ చేస్తు మానవ హక్కుల విషయంలో ఏటువంటి ఇబ్బందులు ఉన్న మమ్మల్ని సంప్రదించవచ్చని వారు తెలిపారు.

# ప్రజలు సుఖ సంతోషాలు శాంతి సౌభాగ్యలతో వర్ధిల్లాలి...!

### గీతాంజలి హై స్కూల్లో ఉట్టిపడిన ముందస్తు సంక్రాంతి పండగ శోభ...గీతాంజలి హై స్కూల్ కరెస్పాండెంట్ గిరికుమార్ రెడ్డి

**చిన్నగొట్టిగల్లు జనవరి 09 సూర్య న్యూస్ :** ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతోను,శాంతి సౌభాగ్యలతోను వర్ధిల్లాలని కరెస్పాండెంట్ గిరికుమార్ రెడ్డి అన్నారు. గురువారం గీతాంజలి హై స్కూల్ కరెస్పాండెంట్ గిరికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి పండగ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా గిరికుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు అందరూ కష్టపడి పండించిన పంట ఇళ్లకి చేరే సమయం ఇదని, ధాన్యలక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి ముందు అందమైన రంగవల్లులు దర్శనమిస్తాయన్నారు . ఆడపిల్లలు ముగ్గుల నడుమ ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను బంతి, చేమంతులతో అలంకరించి ఇరుగుపొరుగు వారిని పిలిచి గొబ్బిమల పాటలతోను,జానపదాలు తో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు. ఇక గంగిరెద్దులవారు బసవన్నను ఆడిస్తూ చిన్నారులను దీవిస్తూ ఉంటారు.ఇలా జంగమదేవరలు,



బుడబుక్కల వాళ్ళు, కొమ్మదాసరలు, పిట్టలదొరలు, విచిత్ర వేషధారులు వేసుకుని కళాకారులంతా ఈ పండుగ దినాలలో వచ్చి వారి వారి కళలను ప్రదర్శిస్తారన్నారు . అందరూ ఇచ్చే కానుకలు ఆనందంగా స్వీకరించి చివరిగా ఒక పాత వస్త్రాన్ని ఇమ్మనికోరి భుజాన వేసుకునిపోతూ సుభోజ్యంగా ఉండాలమ్మ అంటూ దీవించిపోతూ ఉంటారు. ఇలా పల్లి సీమల్లో ఏ కళాకారుల నిరిక్తహస్తాలతో పంపకుండా కలిగిన దానిలో కలిగినంత ఇచ్చి పంపడం ఆనవాయితీ.ఇంత చక్కని ఆనందాన్ని మనకు అందించే సంక్రాంతి పండుగలు మనం జరుపుకుని మహారాణిలా వచ్చే ఆ సంక్రాంతి లక్ష్మీని మన ముంగిటలోనికి ఆహ్వానం పలుకుదాం అన్నారు.ఈ కార్యక్రమం లో హెడ్మాస్టర్ స్వాతి, లోకేష్, ఉసెన్, నాగరాజమ్మ, శ్రీదేవి, నవీన్, తాజ్, గాయత్రీ, జ్యోతి, భాస్కర్, మునికృష్ణ సుధారాణి, విజయకుమారి, రెహానాబేఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లో 6 మంది భక్తులు చనిపోవడం బాధాకరం

### ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పల నాయుడు



**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో డిసెంబర్ 09 సూర్య న్యూస్** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా దర్శనం టికెట్ల టోకెన్లు జారీలో తోపులాటలు జరిగి 6 మంది భక్తులు చనిపోవడం చాలా బాధాకరమని, ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా గట్టి జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చనిపోయిన మృతుల కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.. తిరుపతి సంఘటనపై ఆయన స్పందిస్తూ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తొలి రెండు రోజుల్లోనే భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకుని వైకుంఠ ద్వార ప్రవేశం చేయాలని, ఆత్రుతపడడం సహజంగా జరుగుతుందని, అయితే అందుకు తగిన విధంగా అధికారులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు.ముఖ్యంగా ఆన్లైన్ విధానంలో ముందస్తు రిజర్వేషన్ ద్వారా ఎన్ని టోకెన్ విధానాలు అమలు చేసినప్పటికీ, నేరుగా కంపార్ట్మెంట్లలో కూర్చుని ఎటువంటి టోకెన్ లేకుండా స్వామివారి దర్శనానికి అనుమతించే విధానం చాలా సత్ఫలితాలను ఇచ్చిందని ఆయన వివరించారు.. ఈ విధానాన్ని ఇప్పుడు పాటించకుండా పూర్తిగా టోకెన్ విధానం అమల్లోకి తీసుకువచ్చి, టోకెన్లు కలిగిన భక్తులు మాత్రమే తిరుమలకు రావాలని టీటీడీ ప్రకటించడంతోనే అసలు సమస్య మొదలైందన్నారు. భక్తుల మధ్య గందరగోళం ఏర్పడి, టోకెన్ పొందినప్పటికీ తిరుమలకు వెళ్లే అవకాశం లేదని అపోహపడి పూర్తిగా తిరుపతి కౌంటర్లు పై ఆధారపడడంతో కౌంటర్ల వద్ద భక్తుల తాకిడి ఎక్కువై, ఇలా తోపులాటకు దారి తీసింద న్నారు.ఎన్నడు లేనివిధంగా తొక్కిసలాట జరిగి ఇంత మంది భక్తులు మరణించడం భద్రత భావించాలి. తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బంది సమన్వయంగా ముందుకు వెళితేనే ఇటువంటి సంఘటనలు జరగకుండా నాయుడు తెలిపారు.

## ఉషోదయ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**హిందూపురం జనవరి 08 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పెద్దగుడంపల్లి ఉషోదయ పాఠశాల ,హిందూపురం పట్టణంలోని పైప్లైన్ రోడ్డులో కల ఉషోదయ బాలాజీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిని ,విద్యార్థులు నిండు తెలుగు ధనం ఉట్టిపడేల అలంక రించుకొని పాఠశాల ఆవరణమంతా రంగవల్లులతో అలంకరించారు.



అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులు చురుకుగా పాల్గొని ముగ్గులు చాలా చక్కగా వేయడం జరిగింది, సాంప్రదాయపు దుస్తులతో, హరిదాసు వేషధారణలో, జానపద నృత్యాలతో ఆలరించారు .వివిధ ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు, సంక్రాంతి సంప్రదాయం వంటకాలలో పొంగలి వండి విందు భోజనాలు ఆరగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే నూతన సంక్రాంతి జీవితాల్లో వెలుగు నింపాలని తెలిపారు , ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ కిరణ్మయిరెడ్డి, ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, పరిపాలన అధికారి అరుణ కుమారి , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కిషోరి బాలిక వికాస్ పై... అవగాహన సదస్సు



**దేవనకొండ జనవరి 09 సూర్య న్యూస్:** మండల పరిషత్ కార్యాలయములో ఎంపీడీఓ అధికారి గౌరీ దేవి అధ్యక్షతన కిషోరీ బాలిక వికాస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కిషోరీ బాలిక వికాస్ ప్రధాన ఉద్దేశం కిషోరీ (14-18 సంవత్సరాల మధ్య వయసున్న బాలికలు) వ్యక్తిత్వ అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, సామాజిక స్థాయిలో భాగస్వామ్యాన్ని పెంచడం. బాలికలకు ఆరోగ్యం, పోషకాహారం, లైఫ్ స్కిల్స్, హక్కులు వంటి వాటిపై అవగాహన పెంచాలని తెలిపారు. బాలికలకు ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం, శారీరక అభివృద్ధి కోసం సూచనలు ఇవ్వడం, బాలికా విద్యను ప్రోత్సహించడం, స్కిల్స్ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, లైంగిక వేధింపులు, ఇతరఅన్యాయాలకు తగిన నివారణ చర్యలు తీసుకోవడం గురించి అవగాహన కలిపించడంపై అంగన్వాడీలకు, ఆశావర్కర్లకు వివరించారు . ఈ కార్యక్రమంలో ఏపీఎం నరసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ఆలూరు జనవరి 09 సూర్య న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి సంబరాల పేరిట ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల,ఏపీ మోడల్ పాఠశాల బాలికల పాఠశాల విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ లలో వందమందికి పైగా విద్యా ర్థులు పాల్గొన్నారు. సందర్భంగా కార్యక్రమని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత,యుటిఎఫ్ మండల కార్యదర్శి రూపలత,ఎస్ఎఫ్ఐ జిల్లా బాలికల కన్వీనర్ సంయుక్త మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ను ప్రత్యేకంగా నెలరోజులు ముందు నుండే పండుగ హడావిడి మెదలవుతుందని. ప్రతీ ఇంటిముందూ రంగురంగుల ముగ్గులు గొబ్బెమ్మలతో స్వాగతం పలుకుతాయి. వేకువ జామున హరినామ కీర్తనలతో హరిదాసులు నెలరోజులు పాటు ప్రజలను భక్తి మార్గంలోకి మరులుస్తాడు. గంగిరెద్దులు, కోడిపందాలు, ఎడ్లపందాలు మాట సరేసరి. ఒక్కమాటలో చెప్పాలంటే మన సాంప్రదాయం మొత్తం ఈ పండుగలో ప్రతిబింబిస్తుంది. అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకురాలు వాహిద బేగం,పాఠశాల ఉపాధ్యాయులు శైలజా,అరుణ,కళావతి,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మైన,మండల అధ్యక్ష కార్యదర్శులు ఉమేష్,గిరిమూర్తి,నాయకులు బసవ,షాషవల్లి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.






# కిశోరి వికాసంపై బాలికలకు అవగాహన

### కిషోర్ వికాసంతో బాలికల అభ్యున్నతి సాధ్యం - ఐసిడిఎస్ సూపర్వైజర్ షీబారాణి

**హొళగుంద జనవరి 09 సూర్య న్యూస్:** కిషోరీ వికాసంతో బాలికల అభ్యున్నతి సాధ్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ షీబారాణి అన్నారు. మండల పరిధిలోని 18 సంవత్సరాలు నిండి నిండని వయసు కలిగిన కిశోర బాలికలకు అవగాహన కల్పించేలా కిశోరి వికాసం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ అధికారులు మండల కేంద్రం హొలగుంద లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. గురువారం అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది హాజరైన ఈ కార్యక్రమానికి ఈఓఆర్డి చక్రవర్తి, మండల విద్యాధికారి 2 జగన్నాథం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ షిభారాణి మాట్లాడుతూ భవిష్యత్తు సమాజ నిర్మాణానికి మూలాధారమైన కిషోర బాలికల పట్ల అన్ని విషయాలలో జాగ్రత్తగా ఉండాలని వారికి అవగాహన కలిగించాలని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యత వల్ల అవగాహన లోపం వల్ల బాల్య వివాహాలు జరిగితే దాని ప్రభావం కిశోర బాలికల భవిష్యత్తుపై పడుతుందని, వివాహ వయసు నిండని బాలికలకు పెళ్లిళ్లు చేయడం వల్ల చిన్న వయసులోనే గర్భం దాల్చడం, ప్రసవించడం వల్ల వారు రక్తహీనత, అనారోగ్యానికి గురవుతారని తెలియజేశారు. అదే సమయంలో సరైన ఎదుగుదల లేకుండా బిడ్డలు పుట్టే అవకాశం ఉందని అటువంటి పరిస్థితులలో తల్లికి బిడ్డకు ప్రమాదం అని తెలియజేశారు. కాబట్టి ప్రతి అంగన్వాడి కేంద్రం పరిధిలో అంగన్వాడి కార్యకర్తలు మన చుట్టూ ఉన్న సమాజంలో 18 సంవత్సరాలు నిండని బాలికలకు వివాహం చేయకుండా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, అదేవిధంగా 18 సంవత్సరాల ఉండకుండా వివాహం చేసుకుంటే జరిగా అనర్థాలపై కిశోర బాలికలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందుకుగాను ప్రభుత్వం కిశోర బాలికల ఆరోగ్యం అవగాహన కోసం కార్యాచరణను రూపొందించిందని కిశోర వికాస కార్యక్రమం కింద ప్రతి పాఠశాలలో 15 మంది కిశోర బాలికలతో కమిటీలు ఏర్పాటు చేయాలని, ఆ కమిటీల నుండి గ్రామాల వారిగా సంఘాలు ఏర్పాటు చేయాలని ఎం ఎస్ కె లు ప్రధాన పాత్రధారులుగా వ్యవహరిస్తారని తెలియజేశారు.ఈ విధంగా ఏర్పాటు చేసే సంఘాలకు గ్రామ సర్పంచ్ చైర్పర్సన్ గా, ఎం.ఎస్.కె కన్వీనర్ గా వ్యవహరిస్తారని ఈ సంఘాల ద్వారా గ్రామాలలో కిశోర బాలికలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బాల్య వివాహాల అరికట్టడంతో పాటు, కిశోర బాలికలకు ఆరోగ్యం, పౌష్టికాహారం, అక్షరాస్యత తదితర అంశాలపై అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# అభివృద్ధి బాటలో గ్రామాలు

**కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం**

**దౌల్తాపురం టీడీపీ నాయకుడు మేకల రామాంజనేయులు**

**చిప్పగిరి జనవరి 09 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వ పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని దౌల్తాపురం గ్రామ టిడిపి నాయకుడు మేకల రామాంజనేయులు అన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో గ్రామాలు గతంలో లేని అభివృద్ధిని చేసి చూపిస్తున్నారన్నారు. గురువారం చిప్పగిరి మండల పరిధిలోని దౌల్తాపురం గ్రామంలో ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణమునకు టిడిపి నాయకులు మేకల రామాంజనేయులు, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పరిపాలన దక్షుడని, అనుభవమున్న నాయకుడని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తున్నారనీ,వైసిపి నాయకులు ప్రచారం చేసే అసత్యాలను ఎవరు కూడా నమ్మవద్దని తెలిపారు.గత ఐదు సంవత్సరాల వైసీపీ పరిపాలనలో గ్రామాలు ఎటువంటి అభివృద్ధినీ నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కాంట్రాక్టర్లు సుంకన్న, లింగన్న మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## విద్యుత్, ఇందనపు, ట్రూప్‌అప్, సర్దుబాటు చార్జీలను వెంటనే రద్దు చేయాలి: సిపిఎం

**కృష్ణా బ్యూరో జనవరి 09సూర్య న్యూస్ :** విద్యుత్తు ఇంధనపు సర్చార్జి పేరుతో ప్రజలపై వేసిన భారాలను వెంటనే రద్దు చేయాలిఅని సిపిఎం నగర కార్యదర్శి బూర.సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు మచిలీపట్నం రాజుపేట లోని 37, 38,39 డివిజన్లలో సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో పెంచిన ట్రూఅప్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేసే భారాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నగర కార్యదర్శిబూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మీద దొడ్డిదారిన కరెంటు చార్జీలను పెంచుతుందని, రెండేళ్ల క్రితం (2022-22) వాడుకున్న కరెంటుకు ఆనాడు బిల్లు కట్టిన మళ్లీ అనంగా సద్దుబాటు చార్జీల పేరుతో?6072 కోట్ల రూపాయలు భారం పదులపై ఈ ప్రభుత్వం వేస్తుందని, జనవరి 2025 నుండి మరో 9414 కోట్ల రూపాయలు భారం ప్రజలపై మూగటానికి రంగం సిద్ధం చేసిందని అన్నారు. ఈ ప్రభుత్వం ఈ ఆరు నెలల కాలంలోనే 15,486 కోట్ల రూపాయల భారం ప్రజలపై వేస్తుందని ఈ చర్య అమానుషం, ఆ భారాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ మన రాష్ట్రంలో 7 మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ఒప్పందాలను అధిక రేట్లకు మోడీ,జగన్ ప్రభుత్వాలు అడ్డగోలుగా చేసుకున్నాయి, ఈ ఒప్పందం ద్వారా రాబోయే 25 ఏళ్లలో లక్ష కోట్ల రూపాయల అదనపు భారం ప్రజలపై పడుతుందని ఆయన అన్నారు. ఇప్పుడు పెంచిన ట్రోప్ చార్జీలు అవినీతి స్మార్ట్ ఆదానికి కట్టబెట్టటానికే, దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నోరు మెదపను పరిస్థితి ఉందని, ప్రజలు పై వేసే బారాలను తగ్గించాలని ఆయన అన్నారు.కరపత్రాల పంపిణీ అనంతరం రాజుపేట ముత్యం గుడి దగ్గర ట్రూ అప్ చార్జీల పేరుతో ఉన్న కరెంటు బిల్లులను దగ్ధం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు టి చంద్రపాల్, సిఐ సిహెచ్ జయ రావు, ఎండి యూనస్, కొడాలి సుజాత, ఐద్వా పట్టణ కమిటీ అధ్యక్షురాలు విజయలక్ష్మి సభ్యులు బూర భవాని, నాయకులు ఈ డే రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆనం వెంకటరమణారెడ్డి నోరు అదుపులో పెట్టుకో..!

**హుందా రాజకీయాలకు మారుపేరు పర్వత రెడ్డి**

**నారాయణ దగ్గర మార్కులు కోసమా..నీ తాపత్రయం**

**నెల్లూరు జనవరి 09 సూర్య న్యూస్** ఆనం వెంకటరమణారెడ్డి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఊటుకూరు నాగార్జున రాజకీయాల్లో సభ్యత మరిచి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్న టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున ధ్వజమెత్తారు.నెల్లూరు నగరంలోని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా ఆనం వెంకటరమణారెడ్డి మీడియా సమావేశాల్లో అసభ్య పదజాలాలను వాడుతూ రాజకీయ విలువలను దిగజారుస్తున్నారన్నారు. 2019 ముందు రెడ్ క్రాస్ ఎన్నికలకు ముందు కేవలం ఇంజక్షన్లు వేసే విధంగా ఉండేదని ఇప్పుడు నెల్లూరు రెడ్ క్రాస్ రాష్ట్ర వ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. నువ్వు ఒక బచ్చా అని మేము కూడా అనగలమని కానీ రాజకీయాల్లో విలువలు మరింత దిగజారకూడదని వదిలేస్తున్నామన్నారు. 2019 ఎన్నికల సమయంలో నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నారాయణ ఓడిపోయి ఐదేళ్లు అంతు పంతులు లేకుండా పోయాడన్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్లో నారాయణ అనుచరులు అక్రమ కట్టడాలు చేస్తున్నారని దీనిపై టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి స్వయంగా కార్పొరేషన్ అధికారులకు నోటీసులు ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. అధికార పార్టీ నేతలు చేస్తున్నాడంతో ఆనం వెంకటరమణారెడ్డి నేడు నోరు మూసుకున్నారన్నారు. రాజకీయ కమిడియన్ గా ఆనం వెంకటరమణారెడ్డి నిలిచిపోయారని వ్యంగంగా వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయ ఎన్నికల్లో ఒక చరిత్ర సృష్టించి మూడు జిల్లాల ఎమ్మెల్సీగా గెలుపొందిన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పై విమర్శలు మానుకోకుంటే అదే స్థాయిలో తమ విమర్శలు ఉంటాయని హెచ్చరించారు.



## శ్రీశైలంలో నేడు ముక్కోటి ఏకాదశి ఉత్సవం

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 09 సూర్య న్యూస్** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక ఉత్సవం నిర్వహించనున్నట్లు శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేకువ జామున స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఉత్తరద్వార దర్శనం, రావణవాహనసేవ నిర్వహిస్తా మని అన్నారు. ఉదయం 3 గంటలకు ఆలయ ద్వారాలను తెరిచి మంగళవాయిద్యాల అనం తరం 3.30 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ, 4.30 గంటలకు స్వామివారికి, అమ్మవారికి మహామంగళహారతులు జరిపిస్తారన్నారు. అనంతరం 5.30 గంటలకు రావణవాహన సేవ,స్వామిఅమ్మవార్ల గ్రామోత్సవం, అనంతరం 6 గంటలకు సర్వదర్శనం, అర్జితసేవలు ప్రాంభమవుతాయన్నారు.



# అత్యంత వైభవంగా వాడపల్లి వెంకన్న ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు

**ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై ఆర్ జే సీ సుబ్బారావు పర్యవేక్షణ**







**ఆత్రేయపురం జనవరి 09సూర్య న్యూస్ :** అందాల కోనసీమ పల్లెటూరులో వాడపల్లి వెంకన్న ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను ఘనంగా నిర్వహిస్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ తిరుమల తిరుపతి ఏడు వారాల వెంకన్న వెంకటేశ్వర స్వామి ఆలయం రకరకాల పూల అలంకరణతో అత్యంత వైభవంగా తీర్చిదిద్దారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్ర ధర్ పర్యవేక్షణలో సిబ్బంది. వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. వాడపల్లిలో జరుగుతున్న ఏర్పాట్లను ప్రత్యేకంగా ఆర్ జె సి సుబ్బారావు పర్యవేక్షించి జరుగుతున్న ఏర్పాట్లపై కమిషనర్‌ను అడిగి తెలుసుకొని అనంతరం భక్తులను ఆలయంలో అందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఆలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



## బాలాజీ పేటలో ఓ వ్యక్తి ని పార్టీ నుండి సస్పెండ్ చెయ్యడం సరైనదే

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసులయ్య**

**మహబూబాబాద్ జనవరి 09 సూర్య న్యూస్:** మండలంలో పార్టీకి వ్యతిరేకంగా వర్గాల పేరుతో పార్టీ విచ్ఛిన్నం చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని బాలాజీ పేట గ్రామంలో ఈ మధ్యకా లంలో కాంగ్రెస్ పార్టీ, అంటూ ఓ వ్యక్తి నాయకుడు లా చెలామణి అవుతూ, ఒంటెద్దు పోకడలు పోవడాన్ని, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చెయ్యడాన్ని గుర్తించిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడి శ్రీనివాస్ బత్తిని రామ్మూర్తి ని పార్టీ నుండి బహిష్కరణ చేయడం సరైందే అని గ్రామ అధ్యక్షుడు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తున్నానని,రాబోయే రోజుల్లో పార్టీ ని విచ్ఛిన్నం చేసే వారి పట్ల ఇలాంటి నిర్ణయలే ఉంటాయని తెలిపారు.రాబోయే ఎన్నికలలో గత ఎన్నికలలో మాదిరిగా కలిసికట్టుగా ఏ విధంగా పనిచేశామో అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు,నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## సాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యం

**చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి**

**ఆలమూరు జనవరి 09సూర్య న్యూస్ :** రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చేసి సక్రమంగా సాగు జరిగే విధంగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆలమూరు మండలం చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. జొన్నాడ మెయిన్ కాలనీ నుంచి వచ్చే పంట కాలువ ఇటీవల కాలంలో మూసుకు పోవడంతో ఆలమూరులోని ఆయకట్టుకు సాగునీరు ఇబ్బందులు ఏర్పడ్డాయి. సాగునీటి ఇబ్బందులను రైతులు చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి దృష్టికి తీసుకురావడంతో అయినా స్పందించి మూసుకుపోయిన కాలువను వెంటనే తవ్వకాలు చేసే కార్యక్రమం ప్రారంభించారు. సాగునీటి సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే తక్షణం స్పందించి పంటలకు సాగునీరు సక్రమంగా చేరే విధంగా చర్యలు తీసుకుంటానని శ్రీనివాస్ చౌదరి హామీ ఇచ్చారు.





## తిరుమల చరిత్రలోనే విషాదకర సంఘటన

**టీటీడీ బాధితులకు భారీ ఎత్తున నష్టపరిహారాన్ని చెల్లించాలి**

**: వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

**దేవనకొండ జనవరి 09 సూర్య న్యూస్** తిరుమల తిరుపతి దేవస్థాన చరిత్రలోనే విషాదకర సంఘటన అని తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టోకెన్లు జారీ చేసే సమయంలో జరిగిన తొక్కిసలాటలో 6 మంది చనిపోవడం బాధాకరమని వారి మృతికి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం బాధితులను వెంటనే ఆదుకోవాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గురువారం మీడియాతో మాట్లాడుతూ తిరుపతి తిరుమల వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాటలో 6 మంది చనిపోవడం బాధాకరమైన ఇందుకు టీటీడీ పాలకమండలి పూర్తిగా బాధ్యత వహించి మృతి చెందిన మరియు గాయపడిన కుటుంబాలకు తక్షణమే భారీ ఎత్తున నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. ముందస్తు అవగాహనతో ఏర్పాట్లు సరిగా చేయకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరిగాయని ఇది కూటమి ప్రభుత్వానికి భక్తులపై ఉన్న అశ్రద్ధకు తార్కాణమని అన్నారు. దీనికి బాధ్యత వహిస్తూ పాలకమండలి వెంటనే రాజీనామా చేయాలని, ఘటన జరిగి అరగంట అయినా కూడా పాలకమండలి కాలయాపన చేస్తూ అంబులెన్స్ ని పెట్టి బాధితులకు ఆసుపత్రికి తీసుకువెళ్లకపోవడం దీంతో తీవ్రంగా గాయపడిన వారు మృత్యువాత పడ్డారని, ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలకే తిరుమల లడ్డు అపవిత్రమని చెప్పి అప్పుడు అలా ప్రజలకు హామీలను నెరవేర్చకుండా తప్పించుకుందని, ఏ కాకుండా సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందకుండా కాలయాపన చేయటం, అలాగే గోదావరి పుష్కరాలు సందర్భంగా రాజమండ్రి పుష్కర ఘాట్లో పబ్లిసిటీ యావతో ప్రముఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో షూటింగ్లు తీస్తూ ఒకేసారి గేట్లు తెరిస్తే ఆరోజు 29 మంది భక్తులు ప్రాణాలు గంగలో కలవడానికి కారణమయ్యారని కూటమి ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ సాక్షాత్తు తిరుపతి వెంకన్న సమయం లోనే వైకుంఠ ఏకాదశి టికెట్లు పంపకం కార్యక్రమం చేస్తూ ఇప్పుడు ఇలాంటి ఘటనలకు ఆద్యం పోస్తోందని దీంతో భక్తులపై కూటమి ప్రభుత్వానికి ఎంత ప్రేమ భక్తి ఉందో ఇట్టే తెలుస్తోందని ఇట్టే తెలుస్తోందని ఎద్దేవ చేశారు. అలాగే కూటమి ప్రభుత్వానికి అలాగే కూటమి ప్రభుత్వానికి టీటీడీ పాలకమండలికి భక్తుల తో వచ్చే ఆదాయం మక్కువకాని భక్తులకు సరైన వసతులు భద్రత లేకుండా వారి ప్రాణాలతో చలగాటం మాడటం చాలా దుర్మార్గమైన ఆశ్చర్యగా ఆయన అవిభావించారు. అలాగే టీటీడీ పాలకమండలి ఇప్పటికైనా జరిగిన ఘటనకు స్పందిస్తూ రాజీనామాలు చేసి, బాధితులకు నష్టపరియారాన్ని పెద్ద ఎత్తున అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన నరసింహ కాశ్యప్

**ఆలమూరు జనవరి 09సూర్య న్యూస్ :** ఇటీవల మంగళగిరిలో ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 క్రికెట్ పోటీలలో ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన కెప్టెన్ పెద్దింటి నరసింహ కాశ్యప్ జట్టు తృతీయ స్థానంలో గెలుపొంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికయింది.13 జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనగా తూర్పుగోదావరి జిల్లా జట్టు సత్తాచాటింది.ఈ జట్టు కోచ్ గా తోట రవి ఉండగా కెప్టెన్ గా నరసింహ కాశ్యప్ వ్యవహరించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తాచాటి జాతి స్థాయి పోటీలకు ఎంపికైన నరసింహ కాశ్యప్ ను పలువురు గ్రామస్తులు అభినందించారు.



# పల్లెల్లో కానరాని సంక్రాంతి శోభ...!

**కొరవడిన హరిదాసుల కీర్తనలు బసవన్నల నాట్య హేళ...సంక్రాంతి వగలు ధరలతో దిగాలు**

**ఏలూరు జనవరి 09సూర్య న్యూస్** పల్లెల్లో సంక్రాంతి కాంతులు కానరావడం లేదు. పెరిగిన ధరల ప్రభావం, పెరుగుతున్న పాశ్చాత్య నాగరికత కారణంగా పల్లెల్లో సంక్రాంతి కాంతులు చిమ్మ చీకట్లు నెలకొల్పుతున్నాయి. ప్రతి ఇంట కాంతులు గొలిపే రంగవల్లులు, మధ్యలో ఆవు పేడతో చేసే గొబ్బెమ్మల కాంతులు ప్రతి వీధిలో హరిదాసు సంకీర్తనలు, బసవన్న నాట్య హేళ నేడు కరువయ్యాయి. భారతీయ సాంప్రదాయ సంస్కృతులకు నిలయంగా పల్లె ప్రాంత ప్రజలు భక్తిశ్రద్ధలతో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తుంటారు. ఆంగ్ల పాశ్చాత్య నాగరికత ప్రభావం పల్లె ప్రాంతాలకు విస్తరించడంతో సంక్రాంతి శోభ కాస్త కనుమరుగవుతూ వస్తుంది. మమ్మీ... డాడీ... మదర్స్ డే... ఫాదర్స్ డే... వాలెంటైన్స్ డే... ఫ్రెండ్షిప్ డే... ఇటువంటి ఆంగ్ల దినాలను పర్వదినాలుగా కుర్రకారు నిర్వహి స్తుండడంతో సంక్రాంతి శోభ కాస్త గ్రామీణ ప్రాంతాల్లో కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది. భోగి రోజు వేకువ జామున స్నానం ఆచరించి కొత్త బట్టలు ధరించి పల్లె ప్రాంతానికి వన్నె తెచ్చే విధంగా పిల్లలు, యువకులు కేరింతలు కొడుతూ భోగి మంట ముందు చలికాసుకునేవారు. అది కాస్త ఇప్పటి మాదిరిగానే ఉదయం 9 గంటలకో 10 గంటలకో స్నానం ఆచరించి వస్త్రాలు ధరించి దుర్వసనాలకు సంకేతంగా నిలిచే కోడిపందాలు, గుండాట, పేకాట వంటి జూధాలకు పరుగులెడుతున్నారు. దీంతో సాంప్రదాయ క్రీడలకు స్వస్తి పలుకుతున్నారు. ధనుర్మాసం నెల ప్రారంభం నుండి పల్లెల్లో ప్రతి ఇంటికి వెళ్లి హరిదాసు ఆలపించే సంకీర్తనలు కనుమరుగయ్యాయి. పూర్వీకుల కాలం నుండి వచ్చే సంప్రదాయాన్ని విడనాడలేని కొంతమంది యువ హరిదాసులు మోటార్ సైకిల్ పై ఇంటింటికి వెళ్లి సంకీర్తనలు ఆలపించడం నూతన ఓర్వడిగా మారింది. బసవన్నల నాట్య హేల కనుమరుగుతూ వస్తుంది.







**పిల్లా... పాపల కేరింతలే... పిండి వంటలకు నెలవు!**

అందరి ఇళ్లల్లో కాంతిని కొలిపే సంక్రాంతి ఈ ఏడాది మసకబారింది . వరుస వర్షాలతో రైతులు నష్టాలు బాట పట్టడం నిత్యావసర సరుకులు నింగికెగ డంతో సంక్రాంతి పండుగ దండగగా మారింది. పిల్లాపాపల కేరింతలు.. కొత్త అల్లుళ్ల కొంగ్రొత్త కోరికలు.. అరిసెలు, సున్ని ఉండలు ప్రతి ఇంట పిండి వంటలు ఇదే సాంప్రదాయ సంస్కృతికి వేడుక సంక్రాంతి పండుగ. ప్రతి ఏటా ధనుర్మాసం ప్రారంభం కాగానే పల్లెల్లో సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొంటుంది. చిన్న పెద్ద బీద బిక్కి తారతమ్యం లేకుండా వారి వారి స్థాయిలో సంక్రాంతి పండుగను ఘనంగా జరిపేందుకు సన్నాహాలు ప్రారంభమవుతాయి. ఒకనాడు మట్టి ఇళ్లను మెత్తుకోవడానికి మట్టి మట్టి పెళ్లలను తెచ్చుకోవడం పేడతో సాంప్రదాయ బద్ధంగా ఇల్లు అలగడం ప్రతి ఇంటికి సున్నం వేయడంతో పల్లెల్లోని ప్రతి ఇల్లు క్రొత్త కాంతులతో వెలుగుతూ ఉండేవి. అయితే ఈ ఏడాది సంక్రాంతి పండుగ దానికి భిన్నంగా కనిపిస్తోంది. ధనుర్మాసం ప్రారంభం నుండి వరినట్లు ఉమ్మరంగా జరగడంతో కూలీలకు చేతినిండా సొమ్ములు ఉండేవి ప్రస్తుతం ఆ పరిస్థితులు కానరావడం లేదు. నిత్యావసర సరుకులు నింగి నండడంతో సామాన్య ప్రజలు కొనుగోలు సామర్థ్యం పూర్తిగా పడిపోయింది. ప్రతి ఏటా ధనుర్మాసం మాసం ప్రారంభం నుం డే కోలాహలంగా మారే బట్టలు దుకాణాలు వేలవంగా కనిపిస్తున్నాయి. కేవలం సంపన్న వర్గాల్లో మాత్రమే సంక్రాంతి పండుగకు ఆదరణ లభిస్తున్నా పేద, మధ్య తరగతి కుటుంబాల్లో సంబరాలు మచ్చుకైనా కానరావడం లేదు. ఉన్న కొంత సొమ్ములోనే బడ్జెట్ను కేటాయిస్తూ ప్రతి ఏట చేసే పిండి వంటలు ఇంటిళ్ళపాది కొనుగోలు చేసే కొత్త బట్టలు మూడు రోజులపాటు జరిగే సాంప్రదాయ బద్ధమైన సంక్రాంతిని ఎంత తక్కువ బడ్జెట్ తో నిర్వహించాలనే దానిపై ప్రతి ఒక్కరు గణాంకాలు వేస్తున్నారు . దీంతో పండుగ మూడు రోజులు కోలాహలంగా సాంప్రదాయబ ద్ధంగా సంక్రాంతి పండుగను జరిపేవారు. నేడు గత ఏడాదికి భిన్నంగా ఉండడంతో వ్యవసాయంపై ఆధారపడి ఉన్న వారింట సంక్రాంతి శోభ కానరావడం లేదు.

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు జనవరి 09 సూర్య న్యూస్:** మండల పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సింగరేణి సి.ఎస్.ఆర్ నిధులతో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





గురువారంపలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా సౌజన్యంతో మణుగూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు సిఎస్ఆర్ 2024-25 నిధులు వివిధ అభివృద్ధి పనులకు విడుదల మంజూరు చేశామన్నారు. రూ. 10 లక్షల అంచనాతో త్రాగునీరు (ఆర్వో ప్లాంట్), రూ. 35 లక్షలు ఖర్చుతో స్టాఫ్ రూమ్, రూ.25లక్షలు మేజర్ రిపేర్ పనులకు శంకుస్థాపనలు, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించామన్నారు. ప్రభుత్వం సింగరేణి సౌజన్యంతో విద్యారంగం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఈ ప్రాంతంలోని ప్రజలకు అమూల్యమైన సేవలు అందించేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జీడిసి మణుగూరు భద్రయ్య, ఏజిఎం వెంకటేశ్వర్లు, డీజిఎం రమేష్, ఐటీడీఏ, డీఈ మధుకర్, ఏఈ ప్రసాద్, ప్రిన్సిపల్ సత్య ప్రకాష్, జిఎంపిటి ప్రిన్సిపాల్ శాంతి సుధా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉల్లిమెళ్ళ గ్రామంలో బండలాగుడు పోటీలు

**పులివెందుల జనవరి 09 సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఉల్లిమెళ్ళ గ్రామంలో నేడు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉల్లిమెళ్ళ గ్రామ ప్రజలు ఒక ప్రకటనలో



తెలిపారు ముక్కోటి ఏకాదశి మహోత్సవం సందర్భంగా ఉల్లిమెళ్ళ గ్రామ సమీపంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు బండ లాగుడు పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. బండలాగుడు పోటీలలో గెలుపొందిన మొదటి విజేతకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50 వేల రూపాయలు అందజేశారు రెండో బహుమతిని నాలుగో బహుమతి తొండూరు మండలం గోటూరు కు చెందిన బాలగంగి రెడ్డి 20 వేల రూపాయలు అందజేయనున్నారు. ఐదో బహుమతిని నరసింహారెడ్డిలు అందజేయనున్నారు ఆరో బహుమతి రాచమల్లు మహేశ్వర్ రెడ్డి 6000 రూపాయలను అందజేయనున్నారు. సాయంత్రం 6 గంటలకు బూచిపల్లి సీతారామ కోలాట బృందంచే కోలాటం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఉదయం 9 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.

### జిల్లాలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను

## ఘనంగా నిర్వహించడం జరుగుతుంది

**: ఎస్పి ఆర్ గంగాధర్ రావు**

**కృష్ణా బ్యూరో జనవరి 09 సూర్య న్యూస్ :** 01-01-2025 నుంచి 31-01-2025 వరకు జరిగే ఈ మాసోత్సవాలలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు






అవగాహన కల్పించడమే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత వివరించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా, లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి. త్రిబుల్ రైడింగ్ చేయరాదు. మద్యం సేవించి వాహనం నడపరాదు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదు. అతివేగంగా వాహనం నడపరాదు. సీటు బెల్టు ధరించకుండా వాహనం నడపరాదుఆటోలు ఇతర వాహనాల్లో పరిమితికి మించిప్రయాణికులను ఎక్కించరాదు. ఈ మేరకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. తాడిగడపలోని పెనమలూరు ట్రాఫిక్ అవుట్ పోస్ట్ వద్ద, పెనమలూరు ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో ట్రాఫిక్ వాలంటీర్స్‌కు ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పిస్తూ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంపొందించి, ప్రమాదాల సంఖ్య తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించమని జిల్లా పోలీసు శాఖ తరపున కొరడమైనది.

## అట్టహాసంగా సి ఆర్ సి ప్రోమో రిలీజ్



**రావులపాలెం జనవరి 09 సూర్య న్యూస్ :** సిఆర్సిలో అటహాసంగా సి ఆర్ సి లో ప్రోమో రిలీజ్ జరిగింది. రావులపాలెం అక్షర సినిమా థియేటర్ లో విడుదల చేసిన కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్ (సీ ఆర్ సీ) ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకూ జరిగే సంక్రాంతి-వేమన జయంతి సంబరాలు 2025 ప్రోమోను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో పాటు సీఆర్‌సీ సభ్యులు పలువురు ప్రముఖులు తిలకించారు.

# ముగిసిన పోలీస్ దేహాధారుఢ్య పరీక్షలు

### పరిశీలించిన గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి: జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్

**నెల్లూరు జనవరి 09 సూర్య న్యూస్ :**







మెయిన్ గేట్ ప్రవేశం దగ్గర నుండి డాక్యుమెంట్ వెరిఫికేషన్, బయో మెట్రిక్, ఫిజికల్ మెజర్మెంట్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ జరిగే అన్ని ప్రదేశాలను స్వయంగా సందర్శించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేసిన చేశారు గుంటూరు జిల్లా ఐజి సర్వసేస్తా త్రిపాఠి నెల్లూరు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలను ఆయన స్వయంగా పరిశీలించారు. ముగింపు దశకు చేరుకున్న సందర్భముగా నెల్లూరుకు విచ్చేసిన ఆయన పరుగు పందాలను పర్యవేక్షించారు. ఎంపిక ప్రక్రియ సీసీ కెమెరాల నిఘాలో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అభ్యర్థుల కొరకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, మంచినీరు మరియు ఇతర అవసరమైన అన్ని మౌలిక వసతులు పరిశీలన. ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు సూచించిన నియమాల ప్రకారం అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా, ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశాలు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరైన అభ్యర్థులతో మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితులపై మరియు ఈవెంట్స్ కొరకు చేసిన ప్రిపరేషన్ పై ఆరా తీసి, వారిలో ఉత్సాహాన్ని నింపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగ నియామకాలు ఉంటాయని, ఎటువంటి దళారీల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రశాంతంగా ముగిసిన పోలీసు కానిస్టేబుల్ నియామక దేహ ధారుఢ్య పరీక్షలు.. చివరి రోజున 491 మంది హాజరయ్యారు. టైమింగ్ టెక్నికల్ ఇంజినీర్ లను అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా యస్.పి. జిల్లాలో 9 రోజుల పాటు దిగ్విజయంగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేసిన పోలీసు డిపిఓ సిబ్బందిని, అధికారులను, ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక అభినందనలు తెలిపిన జిల్లా యస్.పి. ఈ కార్యక్రమంలో గుంటూరు రేంజ్ ఐజి తో పాటు జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య అడిషనల్ యస్.పి. మునిరాజ , యస్.బి. డీఎస్పీ శ్రీనివాసరావు, టౌన్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, రూరల్ డీస్పీ గట్టమనేని శ్రీనివాసరావు, డిటిసి డిఎస్పి గిరిధర్ రావు, ఏ ఆర్ డి ఎస్ బి చంద్ర మోహన్, ఏ ఓ చంద్రమౌళి, సీఐ లు, ర్ ఐ లు, ఇతర పోలీసు, డిపిఓ అధికారులు, సిబ్బంది, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను స్వచ్ఛందంగా తీర్చిదిద్దాలి...!

**గ్రామాలను స్వచ్ఛంగా..తీర్చిదిద్దాలని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు...!**



**కృష్ణా బ్యూరో జనవరి 09సూర్య న్యూస్ :** అవనిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాల యంలో నూతన పారిశుధ్య రిక్షాలను చైర్మన్ నారాయణ, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, చల్లపల్లి వైస్ ఎంపీపీ, టీడీపీ అధ్యక్షులు మోర్ల రాంబాబు, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, నాగాయలంక మండల టీడీపీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు (చంటి), కోడూరు డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, బిజెపి అవనిగడ్డ మండల అధ్యక్షులు శోభిల ఏడుకొండలు, జనసేన పార్టీ నాయకులు బాదర్ల లోలాక్షు నాయుడు, టీడీపీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, ఈఓఆర్డీ అరుణకుమారి, పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి అనిత, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### తిరుమలలో జరిగిన ఘటన విచారకరమని తీవ్రద్రిక్బాంతిని వ్యక్తం చేసిన

## వైకుంఠం ప్రసాద్ & జ్యోతి దంపతులు

**కర్నూలు బ్యూరో జనవరి 09 సూర్య న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల మధ్య తూపులాట జరిగిన సంఘటన విచారకరమని ఆ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని



వైకుంఠం ప్రసాద్ జ్యోతి దంపతులు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ తిరుమల శ్రీవారిని వైకుంఠ ఏకాదశి రోజు దర్శించుకోవాలని టోకెన్లు తీసుకునేలోపే, ఈ ఘటనలో మరణాలు చోటు చేసుకోవడం దురదృష్టకరం, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైకుంఠం ప్రసాద్ మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఈ విషాద ఘటన పట్ల బాధితుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం రూ.?25 లక్షల పరిహారం ప్రకటించారని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని పటిష్ట చర్యలు చేపట్టాలని వైకుంఠం జ్యోతి ప్రభుత్వాన్ని మరియు టీటీడీ చైర్మన్ లను కోరారు.

## గండ్రాయి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**జగ్గయ్యపేట జనవరి09 సూర్య న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గండ్రాయి మెయిన్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజనసిబ్బంది సహకారంతో సంక్రాంతి సంబరాలను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలుగు వారి పండుగలలో అతిపెద్ద పండుగ అయిన.సంక్రాంతి విశేషాలను పిల్లలకు వివరించాలనే ఆలోచనతో.పండుగ విశేషాలయిన.పాలపొంగల్లు ,రంగవల్లులు ,కోడిపందాలు,భోగి పండ్లు గాలిపటాలు,భోగిమంటలు ,హరిదాసు మెదలగువిశేషాలనుతెలియజేస్తూ.కార్యక్రమాలను. నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు..ప్రదానోపాద్యాయుడు రమేష్ బాబు అద్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలోగండ్రాయి హరిజనవాడ ప్రదానోపాద్యాయులు రామారావు, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు సుబ్బారావు, రమాదేవి, దేవదానం, పద్మావతమ్మ,కృష్ణంరాజు,ఆశావర్కర్లు శ్రీదేవి, శివమ్మ, మద్యాహ్న భోజన నిర్వాకులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్స్ సంక్షోభంలో ఉన్నాయి కాపాడండి

**దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి**



**కావలి జనవరి09 సూర్య న్యూస్** సంక్షేమ హాస్టల్స్ సంక్షోభంలో ఉన్నాయి కాపా డాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. గురు వారం ఆర్‌డిఓ కార్యాలయం ధర్నా నిర్వ హించి ఆర్‌డిఓకి వినతి పత్రం అందిం చారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ సంక్షేమ హాస్పటల్స్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించిన తీరు మంచి విధానమని తెలిపారు. 90వేలమంది దళిత, గిరిజన బిడ్డలు హాస్టల్స్‌లో దుర్భర జీవితం గడుపుతున్నారని తెలిపారు. దోమలను నివారించడానికి దోమతెర లేదని తలుపులు, కిటికీలు లేక సరైన పౌషిక ఆహారం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయని ప్రభుత్వాలు ఒకరిమీద ఒకరు చెప్పుకోవడం బాధకరమని అన్నారు. ఇప్పటికి హాస్పటల్స్‌లో నోట్‌పుస్తకాలు, గ్లాసులు, దుప్పట్లు విద్యార్థులకు ఇవ్వలేదని తెలిపారు. తక్షణమే అన్ని సౌకర్యాలుహాస్టల్స్‌లో కల్పించాలని కోరారు. వీటిపై చర్యతీసుకోకుంటే సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో జరుగుమల్లి,విజయరత్నం, వెంకటశేషయ్య, అంచిపాక రత్నం తదితరలు పాల్గొన్నారు.

## ఎంకేఎస్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ నిర్వహణ

**నెల్లూరు/బాగోలు జనవరి09 సూర్య న్యూస్** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఏం కే స్కూల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు భోగిమంటలు పొంగళ్ళు గొబ్బెమ్మలతో మరియు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు చేత కరస్పాండెంట్ మనోహర్ నాయుడు సంక్రాంతి యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సంక్రాంతి అంటే ఏమిటో సంక్రాంతి యొక్క విశిష్టతను తెలియపరిచారు రంగురంగుల ముగ్గులు భోగి మంటలు పొంగళ్ళు లాంటివి చేపట్టి సంక్రాంతిని అక్క రాజు వారి కంద్రిక ఎం కె ఎస్ స్కూల్ ఆవరణ ఆవరణంలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హెడ్ మాస్టర్ మనోహర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి యొక్క విశిష్టతను తెలిపేందుకే ఈ కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. నేటి





సెల్ ఫోన్ యుగంలో ప్రత్యాయ సంస్కృతిని పిల్లలు మర్చిపోకూడదని సంస్కృతి సాంప్రదాయాలు విలువలు పండగలు లాంటివి విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి నేర్పించడం ఎంతో ఆవశ్యకత అన్నారు. తద్వారా పిల్లలలోని నైపుణ్యాన్ని వెలికి తీయడమే కాక విద్యార్థుల్లో సాంప్రదాయాలను గుర్తు చేసేలా చేయడం తమ కళాశాల చేసుకున్న అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## గోకులం షెడ్డు నిర్మాణాలు నిబంధనలకు

# అనుగుణంగా ఉండాలి

**ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మారుతి**

**చిప్పగిరి జనవరి 09 సూర్య న్యూస్** మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకే గోకులం షెడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మారుతి పేర్కొన్నారు.



గురువారం మండలంలోని దౌల్తాపురం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాధాకృష్ణ తో కలిసి గోకులం షెడ్లకు కొలతలు నిర్వహించారు. లబ్ధిదారులు నిబంధనలు మేరకు షెడ్లు నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ప్రభుత్వ గోకులాలు నిర్మాణాలు చేసుకుని పాడి సంపద పెంచుకోవాలని కోరారు. ఉపాధి హామీ ఎపిఓ జుబేర్ అహ్మద్ ఆదేశాల మేరకు పూర్తయిన గోకులం షెడ్లకు కొలతలు నిర్వహించినట్లు తెలిపారు. షెడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చిన ప్రతి ఒక్కరూ త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. పూర్తయిన షెడ్లకు వెంటనే బిల్లులు కూడా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకులం షెడ్డు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో ఈనెల 20వ తేదీ నుండి

# రీ సర్వే ప్రారంభం

**జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య**

**కర్నూలు జనవరి 09 సూర్య న్యూస్** జిల్లాలో ఈనెల 20వ తేదీ నుండి ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు క్రింద జిల్లాలో సర్వే కార్యక్రమం ప్రారంభం కానున్నదని జాయింట్ కలెక్టర్





డాక్టర్ బి నవ్య. పేర్కొన్నారు." గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కింద రీ సర్వే గురించి జిల్లాలోని RSDT లు, మండల సర్వేయర్లకు, డిప్యూటీ తహసీల్దార్లకు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అవగాహన సదస్సు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 20వ తేదీ నుండి ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు క్రింద జిల్లాలో ని 25 మండలాలలో 25 గ్రామాలను పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసుకుని సర్వేను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆర్డీవోల ఆధ్వర్యంలో రీ సర్వే పై ప్రతి గ్రామంలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని జేసీ ఆదేశించారు..ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధుల తో కలిసి గ్రామసభలు నిర్వహించాలన్నారు..గ్రామ సరిహద్దులను గుర్తించి గ్రామంలోనీ అన్ని ప్రభుత్వ భూములను గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు..20వ తేదీ నుండి నిర్వహించే రీ సర్వేకు ముందుగా ప్రతి రైతుకు, పట్టదారునికి నోటీసులు జారీ చేయాలన్నారు..రీ సర్వే కు సంబంధించి ఇచ్చిన ఎస్ఓపిని తూచా తప్పకుండా పాటించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. గ్రామాన్ని 200 నుండి 250 ఎకరాల బ్లాక్‌లుగా విభజించాలి. ప్రతి గ్రామానికి అవసరాన్ని బట్టి 3 నుండి 4 బృందాలను కేటాయించాలి. ప్రతి బృందం 2 విలేజ్ సర్వేయర్లు, 1 విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ మరియు 1 విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ని కలిగి ఉండాలి.పై బృందాలతో పాటు, ఆ గ్రామంలో పని చేస్తున్న ఒక విలేజ్ సర్వేయర్ మరియు ఒక విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ తో ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా కమ్యూనికేషన్ ప్రయోజనం కోసం ఒక ప్రత్యేక బృందాన్ని నియమించాలి మరియు వారు ఎక్కడ సమస్య తలెత్తినా హాజరు కావాలి.ఈ విధంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలనిజిల్లా సర్వే అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్వే అధికారి మునికన్నన్, RSDTలు,మండల సర్వేలకు, డిప్యూటీ తాసిల్దార్లకు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో విద్యార్థులదే కీలకపాత్ర

**విద్యార్థులకు దుస్తులు అందజేత**

**చర్ల జనవరి09 సూర్య న్యూస్ :** దేశాభివృద్ధిలో విద్యార్థులదే కీలకపాత్ర అని దత్తసాయి మందిరం అర్చకులు పున్నమరాజు విజయకుమార్ శర్మ అన్నారు. సంక్రాంతి పర్వదినం,



పున్నమరాజు నారాయణరావు – కమల దంపతుల జ్ఞాపకార్థం విజయకుమార్ శర్మ – లలిత దంపతులు చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ విద్యార్థులకు నూతన దుస్తులను పంపిణీ చేసారు. గురువారం వారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వారు దుస్తులను అందచేసారు. ఈ సందర్భంగా విజయకుమార్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకున్నప్పుడే దేశం శాస్త్రసాంకేతిక రంగంలో దూసుకు వెలుతుందన్నారు. చదువు ద్వారానే విజ్ఞానం వస్తుందని, ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని విజ్ఞప్తి చేసారు. క్రమశిక్షణకు మారుపేరయిన వనవాసీ విద్యార్థులు చదువులతో నిలయ ప్రతిష్టను ఇనుమడింప చేయాలని కోరారు. కార్యక్రమంలో వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, ప్రచండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, విజయకుమార్ కుమాడుడు కార్తికేయ శర్మ, కుమార్తె శ్యామల పాల్గొన్నారు.

## విజయకేతనం స్టడీ మెటీరియల్ పంపిణీ

**కొవ్వూరు జనవరి 09 సూర్య న్యూస్ :** కొవ్వూరు మండలం లోని కొవ్వూరు పట్టణము లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ మరియు బిసి వెల్ఫేర్ పాఠశాల నందు ఎస్ఎస్సి



పరీక్షలకు హాజరవుచున్న విద్యార్థులకు పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతన్ని సాదించుటకు వీలుగా నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొందించిన విజయకేతనం స్టడీ మెటీరియల్ నుకొవ్వూరు మండలంలో 529 విద్యార్థులకు ఉచితంగా పూర్వ ఉమ్మడి పశ్చిమ గోదా వరి జిల్లా పరిషత్ శాఖ ఏలూరు వారు పంపించిన పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ కార్యక్ర మంలో పాల్గొన్న టుమెన్ కమిటీ సభ్యులు,మరియు ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగి పై వ్యవసాయ శాఖ ఏవో వేధింపులు

**వ్యవసాయ శాఖ ఏవో మునికృష్ణ పై మరోసారి విచారణ**

**విచారణ చేసి జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తాం...పెనుకొండ ఏ డి ఏ స్వయంప్రభ, హిందూపురం ఏడి సురేష్ బాబు**

**గోరంట్ల జనవరి 09 సూర్య న్యూస్ :** మండల వ్యవసాయ అధికారి తనను గత ఆరు నెలలుగా వేధిస్తున్నాడని వడిగేపల్లి సచివాలయంలో సిరికల్చర్ అసిస్టెంట్ (వి ఎస్ ఏ) గా విధులు నిర్వహిస్తున్న అంబే అను మహిళా ఉద్యోగి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది.అయితే ఈ విషయంపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పెనుకొండ ఏడి స్వయంప్రభ మరియు హిందూపురం సిరికల్చర్ ఎడిఏ సురేష్ బాబు లు గురువారం సిరికల్చర్ కార్యాలయం చేరుకొని బాధిత మహిళ ఉద్యోగితో పాటు వారి తల్లిదండ్రులు మరియు వ్యవసాయ శాఖ ఏవో మునికృష్ణతో వేరువేరుగా విచారణ నిర్వహించి రాతపూర్వకంగా ఫిర్యాదులు స్వీకరించారు, ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఉన్నతాధికారి ఆదేశాల మేరకు వారి తో రాతపూర్వకంగా ఫిర్యాదులు తీసుకున్నామని ఉన్నతా ధికారులకు నివేదిక అందజేయడం జరుగుతుందన్నారు, అయితే ఈ విషయంపై బాధితురాలు అంబే దీపా మాట్లాడుతూ... వడిగేపల్లి సచివాలయంలో వి ఎస్ ఏ గా అక్టోబర్ 7 2019 న ఉద్యోగంలో చేరినప్పటి నుండి విధులకు అంకితభావంతో నిర్వర్తిస్తున్నారని అయితే గత ఆరు నెలలుగా గోరంట్ల మండల వ్యవసాయ అధికారి తనను వేధింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేసింది రైతు సేవ కేంద్రం ఆర్ ఎస్ కె గా ఒంటరిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఏవో తనిఖీకి వచ్చి ఏక వచనంతో వక్రీకరించి అసభ్యంగామాట్లాడుతున్నాడని గంటల తరబడి ఉండి నన్ను వేధింపులకు గురి చేస్తున్నాడని మానసికంగా తాను ఇబ్బంది పడుతున్నానన్నారు.ఏవో వేధింపుల కారణంగా నాకు





ఉద్యోగం వదులుకోవడం ఇష్టం లేకపోయినా ఉద్యోగానికి రాజీనామా చేయాల్సి వచ్చిందని కానీ తర్వాత మా తల్లి మరియు తన తోటి ఉద్యోగులసచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తదితరుల సలహామేరకునా రాజీనామాలు ఉపసంహరించుకున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. తనను అనేక విధాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆమె రాతపూర్వకంగా ఫిర్యాదు చేసింది, ఈ విషయంపై గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంజన్ రెడ్డి మరియు నాయకులు మధు, రెడ్డప్ప, రామాంజనేయులు తదితర మహిళా ఉద్యోగులు పాల్గొని మండల వ్యవసాయ శాఖ అధికారి పై పారదర్శకంగా విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేయాలని విచారణ అధికారులకు డిమాండ్ చేశారు, కనీసం మహిళా ఉద్యోగానికి కూడా చూడకుండా ఎప్పుడు పడితే అప్పుడు విజిట్ పేరుతో వేధిస్తున్నారని సాయంత్రం వేళల్లో విచారణ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో పాటు మంత్రి నారా లోకేష్ మరియు వ్యవసాయ శాఖ మంత్రి తదితరులు దృష్టికి తీసుకెళ్లి తమ ఉద్యోగం ని కాపాడుకుంటామని మరో అధికారికి ఇలాంటి సమస్య రాకుండా అతనిపై చర్యలు తీసుకునేలాన్యాయపోరాటం చేస్తామన్నారు, అయితే ఇప్పటికే ఇద్దరు వ్యవసాయ శాఖ సచివాలయ ఉద్యోగులపై వ్యవసాయ అధికారి వేదించడంతో అతనిపై ఇప్పటికే విచారణ జరిపారుఅయితే మళ్లీ మహిళా ఉద్యోగి పై వేధిస్తున్నాడని మరోసారి విచారణ చేయడం విశేషం, మిగిలిన మహిళా ఉద్యోగులు కూడా విధుల పట్ల తమకు ఇబ్బందులు కలిగిస్తున్నారని విచారణ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## రాష్ట్ర స్థాయి సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో

# నెల్లూరు జిల్లా సత్తా చాటింది

**నెల్లూరు జనవరి 09 సూర్య న్యూస్** విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో మన జిల్లా నుండి ఆరు పాఠశాలల విద్యార్థులు తమ





ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది. అందులో తోటపల్లిగూడూరు మండలం, కోదూరు గ్రామంలోని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాఠశాల విద్యార్థులు బి. కీర్తిశ్రీ మరియు డి. రాజశ్రీ ప్రదర్శించిన ప్రాజెక్టు 'నిత్య జీవితంలో త్రికోణమితీయ అనువర్తనాలు' అను ప్రాజెక్టు జాతీయస్థాయి సదరన్ సైన్స్ ఫెయిర్ కు ఎంపిక అయిన సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు బి. కీర్తిశ్రీ మరియు డి. రాజశ్రీ విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. మార్గదర్శకత్వం వహించిన ప్రిన్సిపాల్ శ్రీమతి సిహెచ్ ఎస్తేరమ్మ మరియు ఉపాధ్యాయురాలు సిహెచ్ కామాక్షమ్మను సన్మానించారు. అదేవిధముగా, జనవరి 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు పాండిచ్చేరిలో జరుగు జాతీయ స్థాయి సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ నందు కూడా తమ ప్రతిభను చాటి, జిల్లా పేరు ప్రఖ్యాతలు పెంచాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆకాంక్షించారు.

## ప్రభుత్వ వైఫల్యమే మృతికి కారణం

**: మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు**



**కొవ్వూరు జనవరి 09 సూర్యన్యూస్ :** ప్రభుత్వ వైఫల్య%శీ% వల్లనే తిరుపతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురు మృతి చెందారని కొవ్వూరు వైసిపి ఇన్చార్జి మరియు మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు ఈ విషయం ఎంతో బాధకరమని అంటూ ఆయన మాట్లాడుతూ మృతులకు నా యొక్క సంతాపం తెలుపుతున్నట్లు తెలియజేశారు ఈ సందర్భంగానే ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే భక్తుల కుటుంబాలలో విషాదఛాయలు అలుముకున్నాయి అని ఈ ఘటనకు సీఎం టీటీడీ చైర్మన్ , మరియు అధికారులు ఈ ఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## ఏపీ రజక వృత్తిదారుల సంఘం నూతన సంవత్సర

# క్యాలెండర్ ఆవిష్కరణ

**హొలగుంద జనవరి 09 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయ ఆవరణమునందు ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్ను చాకలి మంగయ్య, ఎల్ఐసి లక్ష్మన్న, మల్లికార్జున, మహేష్, ఎల్లప్ప తదితర రజక సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులకు సామాజిక భద్రత కల్పిస్తూ కొత్త చట్టాలు



తీసుకురావాలని, వారిని ఎస్సీలుగా గుర్తించాలని, రజక కార్పొరేషన్ కి 1000 కోట్లు కేటాయిస్తూ రజక వృత్తిదారులకు కార్పొరేషన్ ద్వారా 90% సబ్సిడీతో ప్రతి కుటుంబానికి వృత్తి నైపుణ్యం పెంచుకునేందుకు వారి కుటుంబాల అభివృద్ధి కొరకు లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 50 సంవత్సరాలు పూర్తయిన రజకులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని వృత్తి చేసే వారికి చెరువులు దోపికాట్ స్థలాల పైన రజకులకు పూర్తి హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రజకులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్రంలో ఇండ్ల దగ్గర వృత్తి చేసే వారందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఉదయ్ కరెంటు మల్లీ సున్నం వీరేష్ నాగప్ప ఎల్లప్ప శివశేఖర్ అనుమేష్ కృష్ణ రమేష్ రంగస్వామి రాజా గారి మల్లీ మంజు రమేష్ రామకృష్ణ ప్రకాష్ రాము వీరేష్ కుబేర్ రాజశేఖర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో ఘనంగా ముగ్గుల పోటీలు

**యాడికి జనవరి 09 సూర్య న్యూస్** మండలంలోని లోని స్టార్ పారడైజ్ హై స్కూల్ లో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ నాగేంద్ర, ఇలాహి,రంగ మాట్లాడుతూ ముగ్గులు తెలుగింటి లోగిళ్లు అని తెలిపారు. ఆంధ్రుల సంస్కృతి,



సాంప్రదాయాల పండుగ సంక్రాంతి అని తెలిపారు. సంక్రాంతి అంటే ముగ్గులు అని తెలిపారు.ముగ్గుల పోటీలలో బాలికలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ లను ప్రతిరోజు పర్యవేక్షించండి

**కమిషనర్ సూర్య తేజ ఐ.ఏ.ఎస్**

**నెల్లూరు జనవరి 09సూర్య న్యూస్** నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను ప్రతిరోజు సంబంధిత నోడల్ అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. స్థానిక ఇందిరా భవన్ రోడ్డు లోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ గురువారం ఉదయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్ నందు కమీషనర్ స్వయముగా అల్పాహారం స్వీకరించారు క్యాంటీన్ లో ప్రజలకు అందుతున్న భోజన నాణ్యత, తాగునీరు, వంటశాల నిర్వహణ, నిర్ణీత సమయమునకు టిఫిన్, భోజనం ఏర్పాటును తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు. సంబంధిత నోడల్ అధికారులు ప్రతిరోజు తనిఖీ చేసి ఆహార నాణ్యత, మోతాదు తదితర అంశాలను క్రమం తప్పకుండా, క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందజేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ 46వ డివిజన్ మండపాలవీధి, కాపు వీధి, గడ్డంవారి వీధి, ట్రంకు రోడ్డు, తదితర ప్రాంతాలలో పర్యటించారు. మరమ్మతులకు గురైన డస్ట్ బిన్ల స్థానంలో వేరే కొత్త వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు. నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలు పరిశుభ్రంగా ఉండేలా, ప్రజలకు ఉపయోగపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులంతా విధుల నిర్వహణలో తప్పనిసరిగా యూనిఫామ్, గ్లౌజులు ధరించాలని ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లను ప్రతి గృహానికి అనుసంధానించే చర్యలు వేగవంతం చేయాలని, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ తీసుకునేలా





ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నగరవ్యాప్తంగా రోడ్లపై ఉన్న గుంతలు, ప్యాచ్ వర్క్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నూతన భవన నిర్మాణాల ప్రాంగణంలో భవనానికి సంబంధించిన నిర్మాణ ప్లాను, అప్రూవల్ అనుమతులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వార్డు సచివాలయ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఆస్తి పన్ను, నీటి కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని 100% వసూళ్లు రాబట్టాలని సూచించారు. విద్యుత్ స్తంభం ఉన్న ప్రతి పోల్ కు విద్యుత్ లైటును ఏర్పాటు చేయాలని, మరమ్మత్తులు గురైన వాటి స్థానంలో నూతన లైట్లు క్రమం తప్పకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణలో ఇరుకైన సందులలో చిన్నపాటి పుష్కార్ట్ వాహనాలను వినియోగించి చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరపాలని కమిషనర్ ఆదేశించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున 46వ డివిజన్ లోని మూడు సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయమని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా నూతన నిర్మాణాలను గుర్తించడం, రోడ్డు ఆక్రమణల అంశంపై విధులు సరిగా నిర్వహించనందున ప్లానింగ్ సెక్రటరీ కి షోకాజ్ నోటీసు జారీ చేయమన్నారు. విధులలో అలసత్వం ప్రదర్శించిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, రెవిన్యూ, ఇంజనీరింగ్,ప్లానింగ్ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 10 జనవరి, 2025

# అంధుల ఆశ్రమంలో అన్నదానం

**పులివెందుల జనవరి09 సూర్య న్యూస్** స్వర్ణకారుడు గొగ్గి కొండన్న ఆరవ వర్ధంతి సంధర్బంగా పులివెందుల పట్టణంలోని శ్రీ వీరనారాయణమ్మ అంధుల ఆశ్రమంలోని



అంధులకు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు వృద్ధాశ్రమంలోని అంధుల సమక్షంలో స్వర్ణకారుడు గొగ్గి కొండన్న చిత్రపటానికి కుటుంబ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సతీమణి గొగ్గి నారాయణమ్మ, కుమారుడు రాము, కోడలు గంగాదేవి, మనవడు హర్ష వర్ధన్, మనువరాలు తనూజ లు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధులకు అన్నదాన చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సందర్భంలో అన్నదాన కార్యక్రమాలు చేస్తూ పేదల ఆకలి తీర్చాలని అన్నారు.

## బిజెపి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా చేసిన

# వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ**

**కర్నూలు బ్యూరో జనవరి 09 సూర్య న్యూస్:** బిజెపి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా





ఖండిస్తున్నామని కర్నూలు జిల్లా ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ రూపశిల్పి సంఘసంస్కర్త అనగారిన వర్గాల ఆర్థిక సామాజిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంటులో బిజెపికి చెందిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేసి దేశానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ఎన్నో పదవులను పొంది నేడు ఆయనపైనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్న బిజెపి నాయకులు ఒక్కసారి తాము చేస్తున్న పనులను వారు మాట్లాడుతున్న మాటలను దృష్టిలో ఉంచుకొని దేశం గర్వించదగ్గ నాయకుడికి నివాళులు అందించాల్సింది పోయి వారిపైనే అనుచిత వ్యాఖ్యలు చేయటం వారి రాజకీయ అసంబద్ధ ఆలోచనకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలూరు మండల అధ్యక్షులు మొలగవల్లి రామాంజనేయులు, చిప్పగిరి మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్, కరెంటు గోవిందు,సీనియర్ నాయకులు తుంబలబీడు లక్ష్మన్న, మీసాల గోవిందప్ప, వరకుమార్, తిమ్మప్ప, నవీన్, వెంకటేష్ మరియు హత్తిబెళ్గల్ ఖాదర్ , తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దక్షిణ అయోధ్య భద్రాచలం

# మురిసి మెరిసింది...!

**భద్రాచలం జనవరి 09 సూర్య న్యూస్** భద్రాచలం మహా పుణ్యక్షేత్రం పుణ్య తీర్థం కూడా ముక్కోటి వేడుక తరతరాలుగా సాంప్రదాయ బద్ధంగా ఇక్కడ వైభవంగా జరుపుతారు. ఈ







ఏడాది శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయన మహెూత్సవాల్లో భాగంగా గురువారం సాయంకాల సంధ్యా సమయాన భద్రాచల పవిత్ర పావన గౌతమి నదీ తీరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జలవిహారం వేడుక కనుల పండువుగా, కమనీయంగా, రమనీయంగా నిర్వహించారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచల రామాలయంలో తొలుత వేద పండితులు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భాజభజంత్రీల సందడి నడుమ, పల్లకిపై శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని వేంచేయింపచేసి, భక్తుల జయ జయ ద్వానాలతో ఊరేగింపుగా పవిత్ర గౌతమీనది తీరానికి తీసుకొచ్చారు. ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంపు హంస వాహనంపై శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని కూర్చుండబెట్టి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. గోదావరి నదికి హారతులు ఇచ్చారు. వేద మంత్రాలను పఠించారు. విద్యుత్ కాంతులు మిరుమిట్లు గొలుపుతుండగా, గోదారమ్మ పులకిస్తుండగా, శ్రీరామ జయరామ అంటూ భక్తులు నినదిస్తుండగా, వేదగోష పరిమళాలు వెదజల్లుతుండగా ఆ చూడాముచ్చటైన అపురూప జంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారు జలవిహారం చేసిన తీరు భక్తులను తన్మయానికి గురిచేసింది. బాణాసంచా సందడి భక్తులను అలరించింది. పవిత్ర పావన గౌతమీ నదీ తీరంలో ఐదు సార్లు హంస వాహనంపై తిరుగుతూ వైకుంఠ రాముడు భక్తులకు సాక్షాత్కరించారు. మరోవైపు రకరకాల విద్యుత్ కాంతులతో బాణాసంచా కాల్చిన తీరు భక్తులను తన్మయానికి గురిచేసింది. గోదావరి ఇసుక తిన్నలపై కూర్చొని కనులారా ఈ వేడుక తిలకించిన భక్తజన హృదయాలు ఉప్పొంగాయి. శ్రీరామ..జయ రామ అంటూ భక్తులు చేసిన జయ జయ ద్వానాలు మిన్నంటాయి. గోదావరి తీరం అంతా జనసంద్రమైంది. గోదావరి తీరం వద్ద ప్రత్యేక ఆకర్షణగా ఈసారి అధికారులు తీసుకున్న చర్యలు భక్తులను ఆకర్షించాయి. ఈ సంవత్సరం ఏరు (రివర్) ఫెస్టివల్ ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు మరియు గిరిజన వంటకాలు వారి కల్చర్ సంబంధించిన కార్యక్రమాలు గిరిజన విద్యార్థిని విద్యార్థులచే ఏర్పాట్లు చేసి భక్తులకు కనువిందు కలిగేలా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. భద్రాచలంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ స్వామివారి తెప్పోత్సవ వేడుకలో... తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతమ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం రామాలయం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, జిల్లా వివిధ శాఖల అధికారులు, రామాలయం వేద పండితులు, ఉద్యోగులు,అర్చక స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**ంనంద్యాల జనవరి 09 సూర్య న్యూస్** అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల్లో వయసుకు తగ్గ బరువు, ఎత్తు, ఎత్తుకు







తగ్గ బరువు ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ తల్లుల్లో కూడ మంచి అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అంగన్వాడి కార్యకర్తలను ఆదేశించారు. నంద్యాల మండలంలోని కొత్తపల్లి సాక్షం అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.సాక్ష్యం అంగన్వాడి కేంద్రానికి కేటాయించిన ప్రీస్కూల్ మెటీరియల్ లోని 12 రకాల వస్తువులను, అంగన్వాడి కేంద్రంలోని పిల్లల ఎత్తులు, బరువులను చూసి సంబంధిత వివరాలు పొందుపరిచిన లోప పోషణ, గ్రోత్ రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. అలాగే తల్లులకు ఇచ్చే టేక్ హెూమ్ రేషన్ లో అందించే న్యూట్రిషన్ కిట్స్, డ్రింకింగ్ వాటర్, ఆర్ఓ ప్లాంట్, పోషణ వాటికలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రీస్కూల్ పిల్లల లో అన్ని రకాల అభివృద్ధిలను పెంపొందించడానికి కృషి చేస్తున్న అంగన్వాడీ కార్యకర్త ఈశ్వరమ్మ టీం సభ్యుల పనితీరును కలెక్టర్ అభినందించారు. ఇంకా అంగన్వాడి కేంద్రానికి కావలసిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకుంటూ అవసరమైన సౌకర్యాలను వెంటనే సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ లీలావతిని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ దశలో వున్న రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పూర్తికానందున సంబంధిత వివరాలను తెలుసుకుంటూ సచివాలయ సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎన్ కొత్తపల్లి ఎంపీపీ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేస్తూ మధ్యాహ్న భోజన పథక అమలు, ఉపాధ్యాయ సిబ్బంది తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## తెలుగు మాట్లాడే రాష్ట్రంలో తెలుగులో

# ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం సహేతుకమైన నిర్ణయం

**కూటమి ప్రభుత్వానికి తెలుగు భాషపై ఉన్న చిత్తశుద్ధి, పారదర్శక పాలనకు ఇది నిదర్శనం**

**హర్షం వ్యక్తం చేసిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు**

**కృష్ణా బ్యూరో జనవరి 09సూర్య న్యూస్ :** రాష్ట్ర భాష, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించడంతో పాటు పాలనలో పారదర్శకత ను ప్రోత్సహించడం కోసం టిడిపి కూటమి



ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఉత్తర్వులు ఇకపై ఇంగ్లీష్‌తో పాటు తెలుగులో కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న నిర్ణయం పట్ల జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఇకపై తెలుగులోనూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలన్న కూటమి సర్కారు నిర్ణయం పై ఆయన స్పందించారు. తెలుగు భాష ఎక్కువగా మాట్లాడే రాష్ట్రంలో తెలుగులో ఉత్తర్వులు జారీ చేయడం సహేతుకమైన నిర్ణయం అని తెలిపారు. తెలుగు భాష పై టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ని, పాలన లో పారదర్శకత కు ఇది నిదర్శనం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఇంగ్లీషు జీఓ లు సామాన్య ప్రజలకు అర్థం కాక ఇబ్బందులు ఎదురయ్యేవని ఇకపై ఎటువంటి చీకటి జీవోలు ఉండని.. జవాబుదారీ ప్రభుత్వాన్ని చూడబోతున్నట్లుగా భావిస్తున్నామన్నారు. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటైన ఏపీలో తెలుగు భాషా సమగ్రతకు ఈ ఉత్తర్వులు దోహదపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలుగు భాషపై మమకారం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా

# ప్రత్యేక ఏర్పాట్లు

**యాడికి జనవరి 09 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో ఉన్న శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యే వైకుంఠ





ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నామని తెలియ జేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లను ఏర్పాట్లను యాడికి సిఐ ఈరన్న మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. సుమారు 15,000 మంది భక్తులు హాజరయ్యే కార్యక్రమంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నాయకులు సీఐ కోరారు.భక్తులకు ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ, కోదూరు నీలకంఠేశ్వర్ రెడ్డి రహంతుల్లా రాజశేఖర్ తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమాలపై పోరాడుతాం

**నాయకులు అధైర్య పడొద్దు అండగా ఉంటాను**

**కావలి జనవరి 09సూర్య న్యూస్** నియోజకవర్గం లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు వైయస్సార్సీపి పోరాడుతుందని కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి



ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక ముసునూరులోని తన నివాసంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందితే ఎవరైనా హర్షిస్తారని అలాగే సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజలకు ఇస్తానన్న హామీలు నెరవేర్చకపోగా చేసేది గోరంతా చెప్పేది కొండంతా అన్నట్టుగా సోషల్ మీడియాలో దంపుడు రాతలు రాస్తున్నారంటూ మండిపడ్డారు అయితే తన 2019 నుండి 2024 వరకు తన హయాంలో కావలి నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని అలాగే కొన్ని రోడ్లు డ్రైనేజీ కెనాలు జువలదిగింది ఫిషింగ్ హార్బర్ రామయపట్నం పోర్ట్ దగదర్తి ఎయిర్పోర్ట్ లాంటి అనేక వాటిపై కూడా ప్రతిపాదన తీసుకొచ్చామని వాటిని కొన్నిటిని ఆచరించి పూర్తి చేయడం జరిగిందని ఆయన అన్నారు. అయితే కూటమి ఎమ్మెల్యే తన హయాంలోనే జరిగిందంటూ ప్రచారం కొట్టుకోవడం హాస్యాస్పదం అన్నారు.. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వైసిపి హయాంలో పూర్తి చేశారని అయితే జగన్మోహన్ రెడ్డి మత్స్యకారులకు దగ్గరగా చేరుకోవాలన్న తపనతో స్వయంగా తనే వచ్చి ఫిషింగ్ హార్బర్ ను ఓపెన్ చేస్తామని చెప్పడంతో ఆరోజు వత్సవాలు ద్వారా ఓపెన్ చేయడం జరిగిందని తెలిపారు. కానీ కూటమి ఎమ్మెల్యే మాత్రం తన హయాంలోనే అంకితం చేసామంటూ ప్రచారం కొట్టుకోవడం తగదన్నారు. అలాగే అధికారంలో రావటానికి అనేక హామీలు ఇచ్చారని వేటిని కూడా నెరవేర్చకుండా పండగ టైంలో ఉసురుమనిపించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రతి ఇళ్లల్లో ఏదో ఒక పథకం ద్వారా ధనం అందేదని తద్వారా ప్రజల్లో కూడా కొంత సంతోషం వ్యక్తం అయ్యేదని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చినాక ఫీజు రీయింబర్స్మెంట్ లేక విద్యార్థులు అల్లాడుతున్నారని కరెంటు చార్జీలు పెంచి సామాన్య ప్రజలు నడ్డి విరుస్తున్నారు.రైతులకు కన్నీళ్లు తప్ప ఇంకేమీ మిగిలిందని ప్రశ్నించారు. అలాగే కావలి నియోజకవర్గం లోని తుమ్మలపెంట రోడ్డు పాదయాత్రగా వెళ్లి 31 డిసెంబర్ నాడు కేకు కట్ చేస్తామని చెప్పి నేడు దానిని ప్రచార ఆర్భాటాలకి నాంది పలికేరన్నారు.. వర్షాలు సాకుతో తుమ్మలపెంట రోడ్డు వేయలేక పోతున్నాం డిలే అవుతుందంటూ చెప్పడం హాస్యాస్పదం అన్నారు. అలాగే రెండు రోజుల కిందట తహసిదర్ కార్యాలయంలో ఏర్పాటు కి చేయబోయిన పెట్రోల్ బంకును వైసిపి హయాంలో పర్మిషన్ ఇచ్చారంటూ చేసిన ప్రచారాం పై కూడా ఆయన తన హయాంలో పెట్రోల్ బంకు సాంక్షన్ కాలేదని తన హయాంలో పనిచేసిన ఆర్డీవో నీ తను వివరణ కోరగా ప్రతిపాదన వచ్చిందని, కానీ దానికి పర్మిషన్ మాత్రం ఇవ్వలేదని ఆయన తెలిపినట్టు చెప్పారు.అయితే నేటి ప్రభుత్వం వాటికి పర్మిషన్ ఇచ్చి వైసిపి ప్రభుత్వం పైన బురద చల్లడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఇకపై కావలి పట్టణంలో ఎక్కడ అక్రమం జరిగిందని తెలిసిన తను, తమ నాయకులు అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# స్పందించిన ఈవో గోపాల్

**పామిడి జనవరి0 9 సూర్య న్యూస్** పట్టణంలో 18వ వార్డు నందు నీటి సమస్య ఉందని బిజెపి జిల్లా మోక్ష ఉపాధ్యక్షురాలు ఈవో గోపాల్ కి సమస్య ఉందని తెలిపారు వెంటనే స్పందించిన ఈవో మంచినీటి కలెక్షన్ కాలనీవాసులు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో రాజశేఖర్ గౌడ్ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిత కూటమి ప్రభుత్వంతో సాధ్యం

**ఆలూరు జనసేన ఇన్చార్జి తెర్నేకల్లు వెంకప్ప**

**కర్నూలు బ్యూరో జనవరి 09 సూర్య న్యూస్:** విద్యార్థుల బంగారు భవిష్యత్ కూటమి ప్రధాన లక్ష్యమని ,పాఠశాలలో రాజకీయ ఆధిపత్యం చలాయిస్తే చర్యలు తీసుకుంటామంటూ ఆలూరు జనసేన ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్ప అన్నారు.ఈ సందర్భంగా ఆయన కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్యూల్ పాల్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలోని విదార్థులకు ప్రయోగాత్మక విద్య నైపుణ్యం పెంపొందించాలని, పాఠశాలలో రాజకీయ జోక్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు మెనో ప్రకారం భోజనం అందించకుంటే వంట ఏజెన్సీలపై పార్టీలకు అతీతంగా చర్యలుతీసుకోవా లన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్ కూటమి ప్రధాన



లక్ష్యం, త్వరలోనే ఆలూరు నియోజకవర్గ వనరులతో ప్రాక్టికల్స్ పెంపొందించేలా ప్రాజెక్ట్స్ మరియు ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రవేశపెడతామని, పరిశోధన కోసం ఆలూరు నియోజక వర్గంలో ఒక మండలం ఎంచుకొని ఒక కేస్ స్టడీ తయారు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ కురుమ/ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కేసీ ఉదయ్ కుమార్, కర్నూల్ జిల్లా రవీంద్ర విద్యాసంస్థ కరస్పాండెంట్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు పీబీవీ సుబ్బయ్య, ఆస్పరి జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అరవింద్,దేవనకొండ జనసేన నాయకులు జగదీష్, నందు, రఫీ,తదితరులు పాల్గొన్నారు.